నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శుక్రవారం
14-3-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయండి

- స్వచ్ఛ సర్వేక్షన్, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, పి4, వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేల కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించండి
- జీవీఎంసీ జోనల్, వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 13, మేజర్ న్యూస్ :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలైన స్వచ్ఛ సర్వేక్షన్, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, పి 4, వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే కార్యక్రమాలపై జోనల్ ,వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించి వార్డు సచివాలయాల పరిధిలో నిత్యం పర్యవేక్షించాలని విశాఖ జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ ఉన్నతాధికారులతో, జోనల్ కమిషనర్లు,జోనల్ , వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా విశాఖ నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే బృందం సర్వే కొద్ది రోజుల్లో నిర్వహిస్తుందని అందుకు తగిన అన్ని పారామీటర్లలో లోపాలను గుర్తించి సవరించే విధంగా సచివాలయ పరిధిలో వార్డు కార్యదర్శులు చేపడుతున్న విధులను , అలాగే సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి నుండి చెత్త సేకరణ ,తరలింపు ,హోం కంపోస్టింగ్ తదితర కార్యక్రమాలపై నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోలతో వార్డు కార్యదర్శులు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలపై వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు నిత్య పర్యవేక్షణ జరుపుతూ నేరుగా ప్రజలను కలిసి సంబంధిత విషయాలపై అడిగి తెలుసుకోవాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక థీమ్ గా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, థీమ్ ఆధారితంగా ఆ నెలలో నిరంతరం కార్యక్రమాలు చేపట్టాలని, మార్చి 15వ తేదీ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలన ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని కమిషనర్ వార్డ్ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. అలాగే నగరంలో జరుగుచున్న పి4 సర్వే ను మార్చి 18వ తేదీలోగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని, వర్క్ ఫ్రం హోం సర్వే కూడా పూర్తి చేసి ప్రతి ఇంటిలో ఇంటి నుండి వర్క్ ఫ్రాం హోమ్ చేస్తున్నారా లేదా అనే సర్వే చర్యలపై నిత్య పర్యవేక్షణ జరపాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై జోనల్ కమిషనర్లు జోనల్ , వార్డు స్థాయి ప్రత్యేక అధికారులతో సచివాలయ పరిధిలో నిత్యం పర్యవేక్షిస్తూ సమీక్ష నిర్వహించాలని జోనల్ కమిషనర్లకు కమిషనర్ ఆదేశించారు. విశాఖ నగరం ప్రథమ స్థానంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా విశాఖ నగరానికి అన్ని అవకాశాలు ఉన్నందున సంబంధిత పారామీటర్లలో ఎటువంటి లోపాలు లేకుండా నిర్ణీత సమయంలో అన్నిటిని సమకూర్చి పరిశుభ్రత చర్యలు చేపట్టి స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేకు ఈ నగరాన్ని అందంగా ,పరిశుభ్రతంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. జీవీఎంసీ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు.. జోనల్, వార్డు సాయి స్పెషల్ అధికారులు తో, సచివాలయ వార్డు కార్యదర్శులతో తరచుగా టెలి,వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీజనల్ వ్యాధుల వలన ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా వ్యాధులు ప్రబలకుండా అవసరమగు ముందస్తు నియంత్రణ చర్యలను చేపట్టాలని అధికారులకు

..మిగతా 2లో

ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి

- పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

విశాఖపట్నం, మార్చి 13, మేజర్ న్యూస్ :

జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం లో హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు..l ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ

..మిగతా 2లో

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, మార్చి 13, మేజర్ న్యూస్ :

జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా గురువారం కలెక్టరు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి 17వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకు 107 సెంటర్లలో నిర్వహిస్తున్న పదవతరగతి పరీక్షలకు ఇరవై రెండు వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని, మెడికల్

..మిగతా 2లో

భూముల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

సత్వర సేవలందిస్తూ సామాన్యులకు అండగా నిలవాలి

విశాఖపట్టణం, భీమిలి డివిజన్ల రెవెన్యూ కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ ఆదేశాలు

విశాఖపట్నం, మార్చి 13, మేజర్ న్యూస్

అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. గురువారం ఉదయం, మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో ఈ మేరకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ

..మిగతా 2లో

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 13, మేజర్ న్యూస్

జిల్లాలో గల ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్చి 15వ తేది మూడవ శనివారం నిర్వహించే శుభ్రత కార్యక్రమాలపై గురువారం కలెక్టరు

..మిగతా 2లో

ఉత్తమ ఫలితాలు సాధించి

జిల్లాకు పేరు తేవాలి

ఐటీడీఏ పీవో

పార్వతిపురం రూరల్ మార్చి 13 (మేజర్ న్యూస్):

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లా ను అగ్రగామిక నిలవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ విద్యార్థులకు సూచించారు. మండలం రావికోనలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను పీఓ బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా

..మిగతా 2లో

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు

ముందస్తు చర్యలు

ఐటిడిఎ ఇంచార్జ పిఒ, జాయింట్ కలెక్టర్ డా ఎం జె అభిషేక్ గౌడలి

పాడేరు, మార్చి 13, మేజర్ న్యూస్

ఏజెన్సీలో ప్రస్తుత వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఇంచార్జ పి ఒ జాయింట్ కలెక్టర్ డా ఎం జె అభిషేక్ గౌడ ఆదేశంచారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో గురువారం పాడేరు డివిజన్ 11 మండలాల ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు తో పిఒ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మరమ్మతులకు గురైన చేతిపంపులకు మరమ్మతులను చేయించాలన్నారు. తాగునీటి పథకాలకు మరమ్మతు

..మిగతా 2లో

సిజీఆర్ఎఫ్‌లో విద్యుత్ సమస్యల అర్జీలకు

60 రోజుల్లో పరిష్కారం

సిజిఆర్ఎఫ్ చైర్మన్ డా.సత్యనారాయణ

పరవాడ మార్చి 13, మేజర్ న్యూస్:

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం (సిజిఆర్ ఎఫ్) ద్వారా విద్యుత్ సమస్యలపై వచ్చిన అర్జీలను 60 రోజుల్లో పరిష్కరిస్తామని సిజిఆర్ఎఫ్ చైర్మన్,రిటైర్డ్ జడ్జి డా.బి సత్యనారాయణ తెలిపారు.ఈ మేరకు పరవాడ జేఎన్ పీసి సెక్షన్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు.వినియోగదారుడు తమ సమస్యలపై లిఖిత పూర్వక పిర్యాదు అందజేయాలన్నారు.ముందుగా వినియోగదారుడు సమస్యపై 1912 కి కాల్ చేయాలని,కాల్ చేసినప్పటికీ సమస్యపై అధికారులు స్పందించకపోతే చైర్ పర్సన్,సిజిఆర్ ఎఫ్ ఏపిఈపిడీసిఎల్,విశాఖపట్నం కార్యాలయంకు లిఖితపూర్వక పిర్యాదును పంపించాలని తెలిపారు.మీ పిర్యాదును రిజిస్టర్ చేసి మీ సమస్యను సంబంధితశాఖకు

..మిగతా 2లో

వేసవిలో తాగునిటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

(మొదటి పేజీ నుంచి)

చేపట్టి తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా చేయాలన్నారు. జల జీవన్ మిషన్ పథకంలో ఇంటింటికి తాగునీటిని అందించేంచదకు కుళాయిలు ఏర్పాటు చేయాలి అన్నారు. ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్ మరియు గ్రామా పంచాయతి సిబ్బంది సమన్వయం తో పనిచేయాలిని ఆదేశించారు. తాగునీటి పరిష్కారానికి ప్రతి 15 రోజులు ఒక్కసరి సంబంధిత సిబ్బంది తో సమావేశం నిర్వహిచాలని అన్నారు. వేసవి కాలం లో తాగునీటి సమస్యలు పై ఫిర్యాదులు రాకూడదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరాకు గ్రామాలలో గ్రామా తాగునీరు పారిశుధ్య కామిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశం లో గ్రామిన నిటి సరఫరా విభగం డి ఇ కె. జవహర్ కుమార్, డి పి ఒ బి.లవరాజు, గ్రామా వార్డ్ సచావాలయ నోడల్ ఆఫీసర్ పి.ఎస్.కుమార్, పాడేరు డివిజన్ 11 మండలాల ఆర్ డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గున్నారు.

సిజీఆర్ ఎఫ్ లో విద్యుత్ సమస్యల అర్జీలకు 60 రోజుల్లో పరిష్కారం.

(మొదటి పేజీ నుంచి)

తెలియజేసి సమస్యను 60 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.ప్రధానంగా లో ఓల్టేజ్,మీటరు కాలిపోయిన,బిల్లుల్లో లోపాలు,ట్రాన్స్ఫార్మర్,కొత్త సర్వీసులు,నేమ్ చేంజింగ్ ,అదనపు లోడు వంటి విద్యుత్ కు సంబంధించిన సమస్యలు మాత్రమే సిజిఆర్ ఎఫ్ లో పరిష్కరించబడతాయన్నారు.సమస్య ఉత్పన్నం అయిన రెండు సంవత్సరాలలోపు మాత్రమే సిజిఆర్ ఎఫ్ కు రావాలని,రెండు సంవత్సరాలు దాటితే ఆ కేసులను సిజిఆర్ ఎఫ్ తీసుకోదని తెలిపారు.అలాగే కరెంట్ దొంగతనం,కోర్టు పరిధిలో ఉన్న విద్యుత్ కేసులు కూడా సిజిఆర్ ఎఫ్ టేకప్ చేయదని తెలిపారు.అనంతరం విద్యుత్ సమస్యలపై వినియోగదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ ఎఫ్ ఆర్థిక సభ్యులు షేక్ బాబర్,స్వతంత్ర సభ్యులు ఎన్ మురళీకృష్ణ,ఏపిఈపిడీసీఎల్ ఏడిఈ కనకారావు,ఏఈలు శేషసాయి,శివకుమార్,ఎల్ ఐలు,విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

(మొదటి పేజీ నుంచి)

కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా, డివిజను, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్కులు తదతర ప్రదేశాలలో పరిసరాల పరిశుభ్రత చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రతి శాఖకు చెందిన కార్యాలయాలలోను ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి ఉద్యోగి పాల్గొనాలని ఆదేశించారు. గ్రామాలలో సచివాలయ సిబ్బంది గ్రామం మరియు బహిరంగ ప్రదేశాలలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అందులో ప్రజలను, విద్యార్థులలను భాగస్వాములు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలని, మూడవ శనివారం ప్రభుత్వం నిర్దేశించిన థీం తో కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించడం జరిగిందని, దాని అమ్మకాలు,కొనుగోలుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వ్యాపారులు వారి షాపులలో డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని, సింగిల్ యూజ్ కవర్లు వాడకుండా చూడాలని, వాడిన వారిపై చర్యలు తీసుకొవాలని తెలిపారు. వినియోగదారులు ప్రతి ఒక్కరు రీయూజ్ కవర్లు లేదా సంచులు వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలన్నారు. జిల్లా,డివిజను,మండల గ్రామస్థాయిలలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, మైనింగు ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలు, జిల్లాలో గల 880 కర్మాగారాలు, ఫ్యాక్టరీలు మరియు జాతీయ, రాష్ట్ర, పంచాయతీరాజ్ పరిధిలో గల రోడ్లు, అంగన్వాడి సెంటర్లు, గ్రామ వార్డు సచివాలయాలలో స్వచ్ఛత కార్యక్రమాలు అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేపట్టాలని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్స్ ను శుభ్రంగా ఉంచాలని, వాటికి అవసరమైన మరమ్మత్తులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటాలని, నీటయాజమాన్య సంస్థ, సామాజిక వన విబాగాలు ఈ భాద్యత చేపట్టాలని తెలిపారు. మునిసిపాలిటీల పరిధిలో కనీసం 30సెంట్లలో మొక్కలు నాటాలని తెలిపారు. విద్యా సంస్థలన్నింటిలో ఈ కార్యక్రమం చేపట్టాలని, పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు మినహా మిగిలిన విద్యార్థులను భాగస్వాములను చేయాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. ఆర్.టి.సి. బస్టాండ్, రైల్వే స్టేషనులలో ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు ఏర్పాటుచేయాలని, పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సుందరీకరణలో భాగంగా వంతెనలు, భవనాలపై సృజనాత్మక పెయింటిగులు వేయించాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలొ కాలువలలో పూడిక తీయించాలని, మురుగునీరు నేరుగా చెరువులు, సాగునీటి కాలువలు, మంచినీటి వనరులలో కలువకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగునీటి కొరకు ప్రత్యేక కుంటలు ఏర్పాటుచేసి, శుద్ది అయిన నీటి మాత్రమే వదలాలని తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటాయని, దోమలు, అంటురోగాలు నియంత్రణలో ఉంటాయని, తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి పనితీరు కనబరచిన స్వచ్ఛవార్డు, స్వచ్ఛ పాఠశాల, స్వచ్ఛ అపార్టుమెంటు, స్వచ్ఛ కళాశాల, స్వచ్ఛ బస్టాండు, రైల్వే స్టేషనులను గుర్తించి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యకమానికి సంబంధించి ప్రతి జిల్లా కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుచేసుకొని పర్యవేక్షణ చేయాలని, కార్యక్రమానికి సంబంధించి ప్రతి శాఖ ప్రణాళిక రూపొందించుకొని సమర్పించాలన్నారు. కార్యక్రమం అనంతరం ఎస్ ఎ ఎస్ ఎ యాప్ నందు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, జిల్లా ప్రజా రవాణా అధికారి కె. పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణీ, డుమా ప్రోజెక్టు అధికారి బి.పూర్ణమాదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భూముల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

(మొదటి పేజీ నుంచి)

శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, సర్వే శాఖ ఏడీ సూర్యారావులతో కలిసి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలని సూచించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, కూర్చోబెట్టి మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా వినాలని హితవు పలికారు. వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రీ సర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని ఆదేశించారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. జీవో నెం.301 ప్రకారం గాజువాక పరిధిలోని భూముల క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు, నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారీ పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలి

(మొదటి పేజీ నుంచి)

దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో 24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారులకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుండి 23 వ తేదీ వరకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి, లబ్ధిదారు వివరాలను మొబైల్ యాప్ నందు డేటా అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులు యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు జరుగుతుందన్నారు. అధికారులంతా సమన్వయంతో వ్యవహరించి మరింత పురోగతి సాధించాలని, వ్యక్తిగత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా చేరుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వెర్షన్ జరగాలని, మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసే విధంగా ఇప్పటి నుంచే వేగవంతం చేయాలని, తగిన కార్యాచరణ రూపొందించుకొని నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను సాగించాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, డీఈలు సూర్యారావు, నారాయణ ప్రసాద్, లేఅవుట్ ఇన్ఛార్జిలుగా వ్యవహరిస్తున్న ఏడీసీలు రమణమూర్తి, వర్మ, సోమనారాయణ, యూసీడీ పీడీ సత్యవేణి, డీసీవో ప్రవీణ, ఎస్.డి.సి.లు శేష శైలజ, సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ నుంచి)

క్యాంపు ఏర్పాటుచేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని తెలిపారు. పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు సిట్టింగు, ఫ్లయింగు స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు తపాలా శాఖ సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్దవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలతో ఎక్కడా మాస్ కాపీయింగు జరుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు, పర్యవేక్షణ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సహాయ కమిషనరు శ్రీధర్ రెడ్డి, వైద్యశాఖ, పోలీసు, ఎలక్ట్రికల్, పోస్టలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తేవాలి

ఐటీడీఏ పీవో

(మొదటి పేజీ నుంచి)

ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని, ఆ పరీక్షలకు విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఇష్టంగా చదవాలని, సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థులు ఎటువంటి ఒత్తిడిలకు గురికావద్దని, ఆహారాన్ని సక్రమంగా తీసుకుని పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలంటే పదో తరగతి పునాది అని, అందుకే దీనిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. అనంతరం స్టడీ అవర్ లో ఉన్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరీక్షించి, టెన్త్ లో మంచి విజయం సాధించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ పర్యటనలో ఆశ్రమ ఉన్నత పాఠశాల వార్డెన్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయండి

(మొదటి పేజీ నుంచి)

కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ ,ఆర్ .సోమన్నారాయణ ప్రధాన ఇంజనీరు పీ.శివ ప్రసాద్ రాజు ,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ,చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర్ రావు, పిడి- యుసిడి పీఎం సత్యవేణి, డి సి ఆర్ ఎస్, శ్రీనివాస్, అందరు జోన్ కమిషనర్లు, డి డి హెచ్ ఎం .దామోదర్ రావు, పర్యవేక్షక, కార్యనిర్వాహక ఇంజనీర్లు, అందరు జోనల్ స్థాయి, వార్డు స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీగా తరలి వెళ్లిన జనసేన కార్యకర్తలు....

కశింకోట, మార్చి 13 మేజర్ న్యూస్బీ

జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కశింకోట మండలం నుండి జనసేన నాయకులు కార్యకర్తలు బైకులపై ర్యాలీగా అనకాపల్లి వెళ్లారు. జనసేన నాయకులు కర్రి సత్యనారాయణ, కలగా గోవిందా, దొడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు అనకాపల్లి జనసేన ప్రధాన కార్యాలయానికి తరలి వెళ్లారు.

టాటా క్యాపిటల్ స్కాలర్ కు పద్మావతి విద్యార్థులు ఎంపిక

నరసన్నపేట మార్చి 13 మేజర్ న్యూస్ :

స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినులు టాటా క్యాపిటల్ పంక్ స్కాలర్ షిప్ కు ఎంపికయినట్టు కళాశాల డైరక్టర్ సిహెచ్. దుర్గా ప్రసాద్ తెలిపారు. తమ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఉప్పాడ భవాని, రేగులపాటి బాలామణి , చింతు అనుష లు ఈ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారని అన్నారు. ఈ స్కాలర్ షిప్ ద్వారా ఒక్కో విద్యార్థికి ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున మూడేళ్లు టాటా కంపెనీ వారు అందజేస్తారని తెలిపారు. ఇంటర్ మార్కులు , ఇంటర్వ్యూ ఆధారంగా వీరిని ఎంపిక చేసినట్టు తెలిపారు. కళాశాల చైర్మన్ పల్లి సూరిబాబు, అకడమిక్ ఇంచార్జీ ఎం శ్రీనివాసరావు , అధ్యాపకులు వీరిని అభినందించారు.

నేడు విద్యుత్ అంతరాయం

ఆనందపురం జూన్ 13 మేజర్ న్యూస్

ఆనందపురం సబ్ స్టేషన్ 33/11 కె వి. మరమ్మత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆనందపురం, వేములవలస ,ఎల్విపాలెం, పాలవలస ,గుడిలోవ , ఐటి బి పి ,పందలపాక, పొడుగుపాలెం, చందక , గొట్టిపల్లి, జగన్నాధపురం, వెంకటాపురం,గిడిజాల, బాకూరుపాలెం ,మిందివానిపాలెం,గుమ్మడివానిపాలెం, తదితర ప్రాంతాలలో గృహ, వ్యవసాయ, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సైరిగాంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం..

జలుమూరు మార్చి 13 మేజర్ న్యూస్ :

మండలంలోని సైరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారు గురువారము నిర్వహించినట్లు వైద్యాధికారి గురునాధ రావు పేర్కొన్నారు. శంకర్ ఫౌండేషన్ కంటే ఆసుపత్రి వైద్యాధికారి రిషిక కంటి పరీక్షలను జరిపారు. ఆమె మాట్లాడుతూ అన్ని కంటి వ్యాధులకు ఉచితముగా జరుపబడును, శుక్లాం ఆపరేషన్ కు ఎంపికైన నిరుపేదలకు కాటరాక్ట్ ఉచిత చికిత్స(లెన్స్) అమర్చి ఉచితముగా ఆపరేషన్ చేయబడినని వైద్యాధికారి తెలిపారు. కంటిమీద కండ, మెల్ల కన్ను, సరి చేయుట మరియు కంటే శుక్లాలు ఉన్న పెద్దలకు, పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకము ద్వారా ఉచితముగా ఆపరేషన్ చేయబడునని తెలిపారు. కంటి ఆపరేషన్ కు ఎంపికైన వారికి అదే రోజున లేదా దపాలు వారీగా ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తీసుకుని వెళ్ళేటకు సౌకర్యం కల్పించా%శీ%. మరలా తిరిగి క్యాంపు స్థలం వద్దకు చేర్చబడును అని తెలిపారు. ఈ శిబిరము వద్దకు 89 మంది కంటిని చూపించగా అందులో కాటరాక్ట్ 18 మంది, ఆథెర్స్ ఇద్దరు, మొత్తము ఆపరేషన్స్ కు ఎంపికైన వారు 20 మంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అప్పలరాజు, క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్, సైరి గాం ఆరోగ్య విస్తరణాధికారి సిమ్మ సోమేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత పరిసరాల్లో డ్రోన్ నిఘా.

శ్రీకాకుళం, మార్చి 13, మేజర్ న్యూస్:.

శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో గల సాయి డెంటల్ కాలేజి, కేంద్రీయ విద్యాలయం తదితర జాతీయ రహదారి, మహాలక్ష్మి నగర్,గ్రామీణ ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో గురువారం డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తదితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు, కేసులు నమోదు చేయడం జరుతుంది.

ఆలయంలో దొంగతనం జరిగితే ఫిర్యాదు చేయకూడదా

ఫిర్యాదు చేస్తే అట్రాసిటీ కేసులు పెట్టి బెదిరిస్తారా

వెంకన్న స్వామి ఆలయ నిర్మాణం చేయడమే నేను చేసిన తప్ప - ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల

గాజువాక, మార్చి 13,మేజర్ న్యూస్

జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ (గరుడాద్రి) కొండపై ఉత్తరద్వారా దర్శనంతో కొలువు దీరన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేసినప్పటి నుంచి ఎన్నో అవంతరాలు, గొడవలు, పోలీస్ ఫిర్యాదులు ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆలయ చైర్మన్ మంత్రి మంజుల ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం పరిరక్షణలో భాగంగా హిందువుల ఆరాధ్య దైవం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేయడమే తాను చేసిన తప్పా అని ప్రశ్నించారు. ఈ ఆలయంలో గత నెల 24వ తేదీన స్వామివారి హుండి దొంగతనం జరిగిందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ద్వారా తెలిపారు. దీనికి సంబంధించి రోజులాగే ఆలయ అర్చకులు తాతాచార్యులు, గుడి సేవకురాలు 24వ తేదీ ఉదయం ఆలయం తలుపులు తెరిచేందుకు గుడికి వెళ్ళగా అక్కడ మెయిన్ గేటు కు ఉన్న తాళం విరగ్గొట్టి ఉండడం చూసి గుడి లోపలికి వెళ్లి చూడగా అక్కడ ఉండవలసిన హుండి లేకపోవడంతో గుడి కమిటీ సభ్యులు సమాచారం ఇచ్చారన్నారు. అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా ఆ ప్రాంతంలో తిరుగుతుండడంతో అతని పట్టుకుని గట్టిగా నిలదీయగా అతని పేరు అసిరి నాయుడు అని చెప్పి స్వామివారి హుండి దొంగతనం చేసింది తానేనని చెప్పడంతో వారిని వెంటనే పోలీసులకు అప్పజెప్పమన్నారు. దీనిపై మేము ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసు వారు స్పందించి ముద్దాయిని విచారించగా అతను స్నేహితులు గల మరో నాలుగు పేర్లు తో పాటు మరో ఇద్దరుతో కలిసి స్వామివారి హుండి దొంగతనం చేశామని చెప్పడంతో వారిపై పోలీసు వారు కేసు నమోదు చేశారని తెలిపారు. అయితే తాము పోలీస్ వారికి ఫిర్యాదు చేశామని నెపంతో తమపై అట్రాసిటీ తప్పుడు కేసుపెట్టి బెదిరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. దీనిపై పోలీసు వారు తగిన దర్యాప్తు చేపట్టి తప్పుడు కేసులు పెట్టిన వారిని పై చర్యలు తీసుకోవాలని , స్వామివారి హుండి దొంగతనం చేసిన వారిని కూడా శిక్షించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, కే జానకి, శరగడం సావిత్రమ్మ, రూపా,జి. కుమారి, కె. భవాని, పద్మ, కళ,గవర లక్ష్మి, బొబ్బిలి స్వాతి ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సోంపేట కంచిలి రైల్వే స్టేషన్ లో ఇండికేషన్ బోర్డు

కంచిలి మార్చి 13(మేజర్ న్యూస్)

సోంపేట రైల్వేస్టేషన్ లోగడిచిన కొన్ని రోజుల క్రితం డిజిటల్ కోచ్ ఇండికేషన్ బోర్డ్ వర్క్ ప్రారంభమై, కొన్ని కారణాలు చేత ఆగిపొయింది.ఆ విషయంపై పలుమార్లు పై అధికారులకు సంప్రదించగా , ఈనెల 16వ తారీఖున ప్రారంభం చేసి ఈనెల చివరికల్లా వర్క్ కంప్లీట్ చేసి ప్రయాణికులకు డిజిటల్ కోచ్ ఇండికేషన్ బోర్డ్ సర్వీసులు, అందుబాటులోకి తెచ్చే విధంగా త్వర తగ్గిన పూర్తి చేస్తామని పై అధికారుల నుంచి సమాచారం అందింది.ఈ విషయాన్ని సోంపేట రైల్వేస్టేషన్ యుజర్ కమిటి సభ్యులు పూనా రవి ,సాహుకారి తిరుపతి రావు తదితరులు తెలిజేసారు.

యస్ సి వర్గీకరణలో రెల్లీలకు అన్యాయం.

కొత్తూరు మార్చి 13(మేజర్ న్యూస్)

యస్ సి వర్గీకరణ లో రెల్లి కులస్తులకు అన్యాయం జరుగు తోందని కొత్తూరు లో రెల్లి కులస్తులు స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ లో రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు.యస్ సి సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన రెల్లి కులస్తులకు ఒక శాతం వర్గీకరణలో కల్పించి అన్యాయం చేశారని మండల సంఘం నేతలు లోకొండ లక్ష్మణరావు, గుమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల యస్ సి జనాభా ప్రాతిపదికన యస్ సి వర్గీకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం వారు మాట్లాడుతూ గత యస్ సి వర్గీకరణలో రెల్లి కులస్తులకు అన్యాయం జరిగిందని మళ్లీ అదేపరిస్థితి కొనసాగు తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.2024 లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ బద్దంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, గత కొంత కాలం నుండి యస్ సి వర్గంలో రెల్లి వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వాలు సరిచేయాలని వారు డిమాండ్ చేశారు.గత వర్గీకరణ లో ఒక శాతం రిజర్వేషన్ తో తాము నష్టపోయామని,మళ్ళీ ఇప్పుడు కూడ అదే పరిస్థితి కొనసాగితే రెల్లి కులస్తులు రోడ్లక్కి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. తమకు అన్యాయం జరగకుండా ఉండేందుకు యస్ సి జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఆందోళన కార్యక్రమంలో సంఘ నేతలు సమ్మాన ఉదయ్ లోకొండ లక్ష్మణరావు,శరత్ కుమార్,దూలి రామారావు,పోలీనాయుడు, గుమ్మయ్య, చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభ భారీగా తరలిరండి

-మండల జనసేన అధ్యక్షులు దొంపాక జయరాజ్ పిలుపు.

కొత్తూరు మార్చి 13(మేజర్ న్యూస్)

ఈ నెల 14న పిఠాపురం చిత్రాడ వద్ద జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయ వంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పాతపట్నం నియోజకవర్గం సమన్వయ కార్యకర్త, మండల అధ్యక్షులు దొంపాక జయరాజ్ పిలుపునిచ్చారు.జనసేన పార్టీ అంగరంగ వైభవం గా జరుపు కొంటున్న 12వ ఆవిర్భావ దినోత్సవం కలసికట్టుగా విజయ వంతం చేయాలన్నారు. నియోజకవర్గం సమన్వయ కార్యకర్త గా నియమించినందుకు పవన్ కళ్యాణ్ ధన్యవాదములు తెలియజేశారు.జనసేన పార్టీ ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొని రావడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.క్రమశిక్షణ తో ప్రతిఒక్కరు ఆవిర్భావ సభకు రావాలని తిరిగి వెళ్ళేటప్పుడు కూడ అదేవిధం గా వెళ్లాలని, పవన్ కళ్యాణ్ కుగాని, పార్టీకి చెడ్డ పేరు రాకుండా వ్యవహరించాలని ఆయన కోరారు.

పరిషత్ గ్రాంట్ నుండి బోర్ మంజూరు

కొత్తూరు మార్చి 13(మేజర్ న్యూస్)

మండల పరిషత్ సాధారణ నిధులు నుండి కర్లెమ్మ పంచాయితీ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో నీటి ఎద్దడి నివారణ కోసం బోర్ మంజూరు చేసినట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసీ ప్రసాదరావు తెలియ జేశారు. మంజూరు చేసిన బోర్ ను ఆయన కొబ్బరి కాయ కొట్టి తీయంచారు.గ్రామస్తులు విజ్ఞప్తి మేరకు నీరు కొరత తీర్చినందుకు ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. కాలనీ కొంతవరకు నీటి ఏద్దడి తీరిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుచ్చ అప్పారావు, పడాల వెంకట కృష్ణ ,రేగాన తవిటి నాయుడు,గేదెల శ్రీను,గుళ్ల పాటి ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ట్రైబల్ పెయింటింగ్స్ మరియు ఆర్ట్స్ పోటీల్లో పార్వతీపురం ఐటీడీఏకు ప్రథమ స్థానం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13, (మేజర్ న్యూస్).

రాష్ట్రస్థాయి పెయింటింగ్స్ మరియు ఆర్ట్స్ పోటీలలో పార్వతీపురం ఐటిడిఎ కు ప్రథమ స్థానం లభించింది. బుధవారం విశాఖపట్నంలో జరిగిన జన్ జాతీయ గౌరవ దివాస్ గిరిజన స్వాభిమాన వేడుకలు 2025 స్టేట్ లెవెల్ ట్రైబల్ పెయింటింగ్ అండ్ ఆర్ట్ కాంపిటేషన్ లో పార్వతీపురం ఐటిడిఏకు ప్రథమ స్థానం బహుమతి లభించింది. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ గ్రామానికి చెందిన మండంగి బాలచంద్రుడుకు పదివేల రూపాయలు నగదుతో పాటు ప్రశంస పత్రం,షీల్డ్ అందజేశారు. అలాగే జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి తిక్క బాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన ఆరిక రాజేష్, (9 వ తరగతి)కు 5000 నగదు బహుమతి, ప్రశంస పత్రం, షీల్డ్ అందజేశారు. స్పెషల్ బహుమతి ఆరిక గౌతమ్ కి 1000 రూపాయల నగదు తో పాటు, సీల్డ్, ప్రశంస పత్రం అందజేశారు. అలాగే కాన్సోలేషన్ బహుమతి కురుపాం ఏపీ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న ఆరిక అన్విితకు వెయ్యి రూపాయలు, ప్రశంస పత్రం అందజేశారు. ఈ మేరకు ఐటిడిఏ లైజెన్ ఆఫీసర్, డ్రాయింగ్ టీచర్ రుగడ శ్రీనివాసరావు తెలియజేశారు. బహుమతులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మందారా రాణి అందజేశారన్నారు.

తాడికొండలో ఏ సీఎం 5% పిచికారి ప్రారంభం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13 (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం నుంచి మలేరియా నివారణ కోసం ఏసీఎం 5% పిచికారి పనులను ప్రారంభించారు. ప్రతి ఏటా మార్చి నెలలో ఏ సీఎం పిచికారీ పనులను సంబంధిత మలేరియా సిబ్బంది చేపడుతుంటారు ఈ మేరకు ఈ ఏడాది కూడా మొట్టమొదటిసారిగా తాటికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తాడికొండ గ్రామంలో ఆయా పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బుద్దేశ్వర రావు, భద్రాద్రి మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ జి. అప్పలనాయుడు, ఆరోగ్య సిబ్బంది పీ.రాధాకృష్ణ, అర్చన, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మొదటి స్థానం తీసుకురావాలి

-పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :

పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలోనే పార్వతీపురం మన్యం జిల్లాను మొదటి స్థానం వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక డివియం ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పది పరీక్షలు వ్రాసే విద్యార్థి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల గురించి ఆందోళన చెందవద్దని, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలన్నారు.ప్రతీ విద్యార్థిలో సంగ్రాహక శక్తి ఉందని, దానిని సరైన పద్దతిలో ఉపయోగిస్తే విజయం వరిస్తుందని అన్నారు. సంవత్సరం పాటు ఎదురుచూస్తున్న పరీక్షలు వచ్చేసాయని, సంతోషంగా, పండుగలాంటి వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో పది పరీక్షల్లో వ్రాసి, మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పెన్ను, ప్లాంక్, వివేకానందుని ఫోటో ను విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డా: తిరుపతి నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ఇప్పటిలో తరలేనా.

-వేధిస్తున్న డంపింగ్ యార్డ్ తరలింపు సమస్య- అంతర్రాష్ట్ర రహదారిపై చెత్త డంపింగ్- చెత్త నుండి సంపద తయారీ శూన్యం -లక్షలాధి రూపాయలు ఖర్చే తప్ప కానరాని సాగ్రిగేషన్ -మున్సిపాలిటీ కి చిత్త (చెత్త) శుద్ధి ఉందా...

పార్వతీపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మున్సిపాలిటీలో చెత్త శుద్ధి జరిగేనా.....! డంపింగ్ యార్డ్ తరలేనా...!అని పార్వతీపురం పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.పార్వతీపురం పట్టణంలోని రాయగడ రోడ్ లో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ తో పట్టణ ప్రజలు, వాహన చోదకులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఈ మేరకు పార్వతీపురం మున్సిపాలిటీని దశాబ్దాలుగా వేధిస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ తరలింపులో పాలకులు అధికారుల చిత్తశుద్ధి లోపించింది. డంపింగ్ యార్డ్ తరలింపుకు పార్వతీపురం మండలంలోని మరికి, రావికొన బట్టివలస, నర్సిపురం, కొన్నిడివరం తదితర ప్రాంతాలకు తరలిస్తామంటూ పాలకులు, అధికారులు ప్రజలను మభ్య పెడుతున్నారే... తప్ప తరలింపు చేసే పరిస్థితి లేదన్నారు. ఈ తరలింపు పేరుతో స్థల సేకరణ, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే లక్షలాది రూపాయలు వృద్ధా చేశారని పట్టణ ప్రజలు ఆరోపించారు . అలాగే ప్రస్తుత డంపింగ్ యార్డ్ వద్ద చెత్త సాగ్రిగేషన్ కోసం షెడ్లు నిర్మాణం పేరుతో లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారే తప్ప సాగ్రిగేషన్ కనబడలేదు. ప్రస్తుతం మున్సిపాలిటీలోతయారవుతున్న చెత్తను తీసుకువచ్చి అంతర్రాష్ట్ర ఒడిస్సా రహదారిపై డంప్ చేస్తున్నారన్నారు. దీనివలన ఈ రహదారిలో రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . చెత్త డంపింగ్ యార్డ్ వలన సమీప జట్టు ఆశ్రమం, వివేకానంద కాలనీ, జగన్నాధపురం ప్రజలు అవస్థలు పడుతున్నారు .అయితే చెత్తలో పొగ మంటలు, లేదంటే రోడ్డుపై కుప్పలు తదితర వాటితో ప్రజలకు నిత్యం అవస్థలు తప్పడం లేదని శివారు ప్రజలు ఆందోళన చెందుతున్నారు . చెత్త డంపింగ్ యార్డ్ తరలించకపోవడం వలన పార్వతీపురం పట్టణం రాయగడ రోడ్డు వైపు వెళ్లే పరిస్థితి లేదు . ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు ప్రజలు ముందుకు రావడం లేదు . అలాగే దాదాపు కోటి రూపాయలతో నిర్మించిన తిరుమల తిరుపతి దేవస్థానం వృధాగా ఉంది.చెత్త డంపింగ్ కు స్థలం చాలకపోవడంతో సమీపంలోని చెత్త వేసేందుకు చెరువును మునిసిపల్ సిబ్బంది కబ్జా చేస్తున్నారు. మున్సిపల్ యంత్రాంగం రోడ్డుపై చెత్త వేయడం, చెరువులు కబ్జా చేయటం తదితర పనులు చేసి నిబంధనలను ఉల్లంఘిస్తోందన్నారు. చిన్నచిన్న గ్రామాల్లో సైతం తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సంపద కేంద్రాలను నిర్వహిస్తూ వర్మి కంపోస్ట్ లాంటి సంపద తయారు చేస్తున్నాయన్నారు. కానీ పార్వతీపురం మున్సిపాలిటీకి అదేమీ పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు . కనీసం సంపద కేంద్రం నిర్వహణ శాగ్రిగేషన్ తడి చెత్త. పొడి చెత్త వేరు చేయడం తదితరవి చేయకపోవడం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. ఇక మున్సిపాలిటీలో మురుగు కాలువల్లో పూడుకు తీత పనులతో పాటు పలు వీధుల్లో మురుగు కాలువలు ఏర్పాటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొత్తంగా పాలకులు, అధికారుల్లో చెత్తశుద్ధి లోపించిందని ఆరోపించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి చెత్త డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు వెలుగు ఏపి ఎం సన్నీ బాబు

పార్వతీపురం రూరల్ మార్చి 13 (మేజర్ న్యూస్):

జీడి పంటను సాగు చేస్తున్న రైతులు దళారుల యొక్క మాటలకు మోసపోవద్ద ని, పండిన జీడి పిక్కలను విడివి కెల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెలుగు ఏపిఎం బలగ సన్నీ బాబు అన్నారు. మండల పరిధిలో గల ఆరు వీడి వీకే కేంద్రాల ద్వారా రైతు పండించిన జీడిపెక్కలను కొనుగోలుకు ప్రభుత్వం వందన వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. దళారుల వ్యవస్థలను నమ్మొద్దంటూ గిరిజన్లో అవగాహన కల్పిస్తూ మండలంలోని గంగాపురం పంచాయతీ తానవలస గిరిజన గ్రామంలో పర్యటించారు. గురువారం సెక్టార్ పరిధిలో గల వెలుగు సీసీలతో కలిసి జీడి సాగు చేస్తున్న గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ప్రతి రైతుకు లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీడి రైతులు లాభాలు పొందాలని కోరారు. వీడే వీకేలను మాత్రమే జీడిపిక్కలు అమ్మకాలు చేయాలని చెల్లింపులు కూడా సకాలంలో జరుగుతాయి అన్నారు.

విద్య, ఆరోగ్యం ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివి.

-మండలంలో పర్యటించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు.

గుమ్మలక్ష్మీపురం/ కురుపాం, మార్చి 13:(మేజర్ న్యూస్).

విద్యార్థుల విద్య, ఆరోగ్యం ప్రభుత్వానికి రెండు కళ్ళు వంటివని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు అన్నారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా కురుపాం పట్టణంలోని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాల, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, ఎమ్ ఎల్ ఎస్ పాయింట్, ఎండియు వాహనం ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మండల పరిషత్తు పాఠశాల ఆవరణంలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వాహనం ద్వారా అందిస్తున్న సరుకుల పంపిణీని పరిశీలించారు. సరుకుల పంపిణీలో కొలతలు ఏమైనా తేడా ఉన్నదా, ఎంత మేర సరుకులు నిల్వ ఉన్నవి తదితర అంశాలపై నిశితంగా చూశారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలో స్టోర్ రూమ్ లో సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, కోడిగుడ్ల నిల్వలు సక్రమంగా ఉన్నవి లేనిది తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకఆహారాన్ని , వంటకాలను ఆహార భద్రతాధికారి వై.రామయ్యతో తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్య, మంచి పౌష్టికాహారం అందే విధంగా పర్యవేక్షించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత నివారణకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అదనపు పౌష్టికాహార కిట్లను అందిస్తున్నందున చిత్తశుద్ధితో పనిచేసి రక్త హీనత బాధితుల సంఖ్య తగ్గించాలని అంగన్వాడీ కార్యకర్తలను సూచించారు. విద్యార్థులకు ఆకు కూరలు, సాంబార్లో క్యారెట్ ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ ను సందర్శించారు. కందిపప్పు, బియ్యం, పంచదార, పామాయిల్ సరుకుల నిల్వలు, రిజిస్టర్ ల నిర్వహణను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. రిజిస్టర్ లోని సరుకుల వివరాలు, గోదాంలోని సరుకులు తూనిక ప్రకారం సరిపడా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడనుంచి మోడల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వంటకాలను రుచి చూశారు. స్వయంగా విద్యార్థులను వడ్డించి ప్రతిరోజూ మెనూ ప్రకారం సక్రమంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నది లేనిది ఆరా తీశారు. అనంతరం గర్భిణీలకు, బాలింతలకు అదనపు పౌష్టికాహార కిట్ల ను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు శ్రమఆయుధమైతే విజయం దాసోహం అవుతుంది:మీలోని శ్రమ ఆయుధమైతే విజయం దాసోహం అవుతుందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు విద్యార్థుల్లో చైతన్యాన్ని రగిలించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్మించుకొని, క్రమశిక్షణ, పట్టుదలతో కలలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్యా అందించాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చడంతోపాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాలల్లో సమస్యలు, మెనూలో లోపాలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాసరావు, జి సి సి డి ఏం మహేంద్ర కుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకదుర్గ, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ టి. జగన్మోహన్ రావు, తూనికలు కొలతల అధికారి కే. రత్నరాజు, మండల విద్యాశాఖ అధికారి నిమ్మక సత్యనారాయణ, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఈ. అప్పన్న, సహాయక సాంఘిక సంక్షేమ అధికారి కుమారి పీ. రాణి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ బాడంగి బలరాం, ప్రధానోపాధ్యాయులు శ్రీ సారిక, బి.రామలక్ష్మి, సి డి పి ఓ ఆర్. విజయ గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో భానుడు భగభగలు.

-బయటకు వచ్చేందుకు భయపడుతున్న ప్రజలు.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13, (మేజర్ న్యూస్).

చల్లగా ఉండే గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో భానుడి భగభగలాడుతున్నాడు. వేసవి ఎండల ప్రభావం ఎక్కువ గా ఉండంతో ప్రజలు ఇంటి నుంచి బయటికి రావడానికి భయపడుతున్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురం లో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. మార్చి నెలలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ప్రభావం ఇలా ఉంటే రానున్న ఏప్రిల్, మే నెలలో ఇంకే విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రధాన రహదారులు జన సంచారం లేకపోవడంతో నిర్మాణస్యంగా కనిపిస్తున్నాయి.

దృష్టి లోపాలను సరిచేసుకోవాలి

-పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, మార్చి 13 మేజర్ న్యూస్ :

జిల్లాలోని ప్రతీ ఒక్కరూ తమ దృష్టి లోపాల పరీక్షలను నిర్వహించుకొని, వాటిని సరిచేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలలో ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత కంటి పరీక్షల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన కంటి పరీక్షల్లో పాల్గొని తమ కళ్లను పరీక్షించుకున్నారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, మానవ శరీరంలో అన్ని అవయవాల కంటే కళ్లు ప్రధానమైనవని అన్నారు. అటువంటి కళ్లను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దృష్టి లోపాలు గల వారందరూ తమ లోపాలను సరిచేసుకునేందుకు ఇదొక సదవకాశమని అన్నారు. దృష్టి లోపాల వారికి ప్రభుత్వం అన్నివిధాల సహకరిస్తుందని, ఉచిత పరీక్షలను చేయడంతో పాటు అవసరమైతే శస్త్రచికిత్సలు నిర్వహించి, కంటి అద్దాలను కూడా అందిస్తుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై తమ కంటి పరీక్షలు నిర్వహించుకొని, లోపాలను సవరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యస్.అప్పారావు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా.ఎం.వినోద్ కుమార్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారులు, లయన్స్ ప్రాజెక్ట్ చైర్మన్ డా.జి.వాసుదేవరావు, కన్వీనర్ డా.యన్ దుర్గాప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించండి.

-తెదేపా రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13, (మేజర్ న్యూస్).

గుమ్మ లక్ష్మీపురం ఏజెన్సీలో వ్యాధుల బారిన పడుతున్న గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యదికారులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ దేవ్ సూచించారు. ఏజెన్సీలో విష జ్వరాలు విస్తృతంగా వ్యాపిస్తున్నాయన్న వార్తల నేపథ్యంలో భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగైన సేవలు అందించే దిశ గా పనిచేయాలని కోరారు. అనంతరం ఆయన నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి భవనాలను పరిశీలించారు. పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఒ సాల్మన్ రాజును కలిసి పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ పటిష్టంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి బిడ్డిక పద్మావతి, మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు తదితర నాయకులు ఉన్నారు

నేడు అయ్యప్ప ఆలయం జన్మదిన వేడుకలు : కాళిదాసు గురుస్వామి

పార్వతీపురం రూరల్ మార్చి 13 (మేజర్ న్యూస్):

స్థానిక దుర్గ చెట్టు శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠం ఆవరణలో తెలిసి ఉన్నటువంటి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు శుక్రవారం నిర్వహించినట్లు ప్రముఖ నాడి జ్యోతిష్యులు, గురు స్వామి మురపాక కాళిదాసు శర్మ యాజి తెలిపారు. ఎందుకు సంబంధించి ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. పౌర్ణమి, ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప జన్మించినట్లు వేదాలు చెబుతున్నాయని, దీని ఆధారంగా చేసుకుని ఈ నెల 14వ తేదీన అయ్యప్పలయంలో ప్రత్యేక పూజలు, స్వామి వారి నియాభిషేకం, అలంకరణ ,శరణు ఘోష తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జయంతి వేడుకల్లో అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని వారి తీర్థప్రసాదాలు తీసుకొని అయ్యప్ప కరుణాకటాక్షాలు పొందాలని కోరారు. అలాగే పట్టణంలోని బైపాస్ రోడ్ లో నిర్మించబడినటువంటి అయ్యప్ప ఆలయంలో కూడా జయంతి వేడుకలు సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సౌభాగ్యమానంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు వేడుకలు నిర్వహించనున్నారు

137 గ్రామాలకు త్రాగునీటి సరఫరాకు చర్యలు.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13, (మేజర్ న్యూస్):

కురుపాం నియోజకవర్గంలో ఉన్న 137 గిరిజన గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న 137 హాబిటేషన్స్ రూ. 1663.80 లక్షలతో ఇంటింటికి తాగునీరు అందించేందుకు టెండర్లు పిలుస్తున్నట్లు ఆమె చెప్పారు.

తాడికొండలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13 (మేజర్ న్యూస్).

మండలం లోని తాడికొండ గ్రామం లో గురువారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో జ్వర పీడితులు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసి, వ్యాధుల నివారణకు పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు తెలిపారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్, త్రాగునీటి కొళాయిల వద్ద క్లోరినేషన్ చేయించమన్నారు. అలాగే గ్రామంలో ఉన్న వీధి కాలువల్లో మురుగు నీటిని తొలగించి పూడిక తీతలు కార్యక్రమం నిర్వహించామన్నారు. గ్రామం మొత్తం పారిశుద్ధ్య కార్యక్రమాలతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

సంస్కృతాన్ని నేర్వండి - వివేకానందుని వారసులు కండి

-జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

పార్వతీపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :

స్థానిక జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృత భాష చాలా గొప్పదని, భాషను నిలుపుకోవలసిన అవసరం జాతికి ఎంతైనా ఉందని అన్నారు. స్వామి వివేకానందుని బోధనలు ప్రతివారూ ఆచరించదగ్గవన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సంస్కృత భాషలో పిల్లలు మాట్లాడగా మురిసిపోయారు . పలు శ్లోకాలను విద్యార్థులు చదవగా వారిని అభినందించారు. 10వ తరగతి విద్యార్థులకు వాసవి మాత దీవెనగా క్లబ్ కోశాధికారి వరద ఉదయ్ కుమార్ సమకూర్చిన అట్టలను, పెన్నులను, స్కేళ్ళను, పెన్సిల్ లను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు .లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి ఎన్ బి రావు 12 కుర్చీలను కలెక్టర్ ద్వారా పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతి నాయుడు, మండల విద్యాశాఖాధికారులు వై విమల కుమారి, కె. ప్రసాదరావు, పాఠశాల హెచ్.ఎం. గోర్జ హేమ సుందరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనుసంధానకర్త, సంస్కృత పండితులు జె.బి. తిరుమలాచార్యులు ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

జనావాసాల మధ్య ఏనుగులు జోన్ వద్దులి

సీతానగరం మార్చ్ 13 మేజర్ న్యూస్

మండలంలో గల అప్పయ్య పేట, రేపటివలస సరిహద్దుల్లో ఏనుగుల జోన్ పేరుతో ఫారెస్ట్ అధికారులు చేపట్టిన కందకాల త్రవ్వకాల పనులను నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ,ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో స్థానికులు అడ్డుకున్నారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ సీతానగరం మండలం, రేపటి వలస రెవెన్యూ పరిధిలోగల అప్పయ్య పేట గ్రామం వద్ద ఏనుగులజోన్ పేరుతో ఫారెస్ట్ అధికారులు కందకాలను తవ్వడం ఆపాలి అని, అన్నారు పార్వతీ పురం మన్యం జిల్లా నడి బొడ్డున ఉన్న సీతానగరం మండలం లో ఏనుగుల జోన్ పెట్టడం అంటే ఏనుగులు ను ఎక్కడ నుండి వచ్చాయో అక్కడ కి తరలించ లేని ప్రభుత్వ చేతకాని తనం కనిపిస్తుందని అన్నారు ఈ ప్రాంతం లో తవ్వకాలు చేపట్టడం వలన గిరిజనులు ,దళితులు, పేదలు గత 50 సంవత్సరాల నుండి పెంచుక్కున్న తోటలు నాశనం అవుతున్నాయని కొందరికి పోడు పట్టాలు, లీజు పట్టాలు వున్నప్పటికీ దౌర్జన్యంగా ఫారేస్ట్ అదికారులు తవ్వకాలు చేస్తున్నారని అన్నారు, జనావాసాల మధ్య ఏనుగుల జోన్ ఏర్పాటు చెస్తే మన్యం జిల్లా లో జనం బ్రతక లేరని ఇప్పటికే కురుపాం, కొమరాడ, జియ్యమ్మ వలస మండలాల్లో వ్యక్తులు ను చంపుతూ, పంట లను నాశనం చేస్తున్నాయని అన్నారు ఏనుగులు ఎక్కడ నుండి వచ్చాయో అక్కడ కే పంపించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని చెప్పారు ఫారెస్ట్ అధికారుల నిర్వాకంతో అప్పయ్యపేట రేపటి వలస తామరకండీ, పులుగుమ్మీ గుచ్చిమి సీతారాంపురం జోగంపేట గ్రామాల ప్రజలతో పాటు మండల ప్రజలు కూడా పెనుముప్పు పొంచి ఉందని, కావున అధికారులు తక్షణమే పనులు నిలుపుదల చేయాలని లేదంటే ఈ కొండ చుట్టూ గల గ్రామాల ప్రజలను కూడగట్టి భవిష్యత్తు పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలు, స్థానికులతో అక్కడ జరుగుతున్న పనులను అడ్డుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి వేణు, మండల నాయకులు రెడ్డి ఈశ్వరరావు,గవర వెంకటరమణ, ఆర్. రాము, వై. రామారావు, స్థానికులు కె.అప్పారావు, వై.రాంబాబు, బి.సోములు, రాము, యస్.పరమేశు, కస్తూరి సత్తెమ్మ, పుష్పమ్మ, కురసాని, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కంచాలు, ప్లాంక్స్, పెన్నులు.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13, (మేజర్ న్యూస్).

మార్చి 17 నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే గిరిజన విద్యార్థులకు గుమ్మలక్ష్మీపురం ఎ టి డబ్ల్యూ ఒ సురేష్ కుమార్ అట్ట, రెండు పెన్నులు , జామెంట్రీ బాక్స్ లను గురువారం అందించారు. పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు వీటిని సంబంధిత ఆయా పాఠశాలల హెచ్ఎం, వార్డెన్లకు గురువారం పంపిణీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లే ప్రతి విద్యార్థిని ప్రోత్సహించాలని ఉద్దేశంతో అధికారులు పై వస్తువులను అందించినట్లు చెప్పారు. మరోవైపు డైరెక్టర్,గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక ప్లేట్, గ్లాస్, కూర గిన్నె పంపిణీ చేసినట్లు తెలిపారు. గుమ్మలక్ష్మీపురం ఎటిడబ్ల్యూఒ కార్యాలయం పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు 4,446 పై వస్తువులను శనివారం నుండి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలోనూ రెండు మీడియం లలో బోధన సాగించాలి: పిఆర్టియు

పార్వతిపురం రూరల్ మార్చి 13 (మేజర్ న్యూస్):

ఏ ఒక్క పాఠశాలను మూసే ప్రసక్తి లేదని, అలాగే ఆదర్శ ప్రాథమిక పాఠశాల తో పాటు ఉన్నత పాఠశాలలను రెండు మీడియంలో బోధన కొనసాగించాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు.117 జీవోను రద్దు చేసి దాని స్థానంలో రాబోయే జీవో అంతకంటే దారుణంగా ఉన్నట్లు మేము భావిస్తున్నామని దానివల్ల ఉన్నత పాఠశాలలో అనేక పోస్టులు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని వాపోయారు. ప్రతి శుక్రవారం మేము ఇచ్చిన సూచనలను పక్కనపెట్టి అధికారులు వారికి తోచిన విధంగా నిబంధనలు పెట్టడం సరికాదని సూర్యనారాయణ అన్నారు. దానివల్ల విద్యా వ్యవస్థ మెరుగు పడకపోగా తిరోగమనంలో ఉండే పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలు బోలోపేతం కావాలంటే సంఘ నాయకులు ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేసిన తరువాత మాత్రమే అమలు చేయాలని సూర్యనారాయణ సూచించారు.

ఘనంగా జైగురుదత్త హోమములు

-శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు-డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్న ప్రసాధ వితరణ - అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు

గరుగుబిల్లి, మార్చి13, మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయం లో గురువారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్ర భాతసేవ, కాకడహారతి, తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు,అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ అనగా దేవి సహిత జై గురు దత్త హోమంలు కార్యక్రమము ను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహించారు.ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శీ%ను అంద జేయడం జరిగిందని తెలి పారు. ఉపకార చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎస్ ఎస్ ఎల్ వి ఎస్ క్రియేషన్స్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాద%శీ%ను స్వీకరించారు.

కంటి పరీక్షలు చేయించుకున్న కలెక్టర్

-విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం

- గ్లకోమా నేత్రపరీక్షలు తప్పనిసరి



పార్వతీపురం రూరల్ మార్చి 13 (మేజర్ న్యూస్) :

జిల్లా అంధత్వ నివారణ సంస్థ , లైన్స్ క్లబ్ సౌజన్యంతో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది . గురువారం ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అశ్వయంగా జిల్లా కలెక్టర్ కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి ఆరోగ్యాన్ని ఇదేవిధంగా కాపాడుకుంటామో అలాగే నేత్రాలను కూడా పరిరక్షించుకోవాలని. కంటివెలుగు కార్యక్రమంలో బాగంగా కంటి సమస్యలు పరిష్కరించాలని ధ్యేయంగా కంటి సమస్యలు వున్న వారికి నేత్ర పరీక్షలు చేయించడం లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా లయన్స్ క్లబ్ లో నేత్ర వ్రైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ, అంతరకుసుమం (కేటారాక్ట్), కొయ్యకండ (టెరెజియం), నీటికాసుల వ్యాధి (గ్లకోమా) వున్న వారికి ఉచితంగా పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటి చూపు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడతామని మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా భాస్కరరావు తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు సందర్భంగా జిల్లా అంతటా ఆప్టాల్మిక్ అదికారులు మరియు నేత్ర వైద్య సహాయకులు ద్వారా నేత్ర పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు,సూచనలు ఇస్తున్నట్లు డా.భాస్కరరావు తెలిపా. ప్రముఖ కంటి వైద్యులు వేళ్ళ వివేక్ కంటి రోగులకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించారు మొత్తం 200 మందికి గాను పరీక్షలు చేయగా వీరిలో 43 కి సస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు మిగిలిన వారికి ఔషధాలను ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ అధ్యక్షులు మంచుపల్లి శ్రీరామ్మూర్తి, లైన్స్ అధ్యక్షులు బి ఎన్ బి రావు, పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ,ఆసుపత్రి వైద్యులు , లైన్స్ సభ్యులు పాల్గొన్నారు

పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

-జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు వెల్లడి-విద్యార్థులకు పెన్నులు, అట్టలు, పంపిణీ చేసిన డి ఈ ఓ తిరుపతినాయుడు -ఇష్టంతో చదవండి మార్కులు మీవే...డి ఈ ఓ డాక్టర్ తిరుపతినాయుడు-పదవతరగతిలో శతశాతం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి

గరుగుబిల్లి, మార్చి13, మేజర్ న్యూస్:

ఇష్టంతో చదివితే విషయ అవగాహన సులభంగా వస్తుందని తద్వారా మార్కులు సాధించవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు అన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు పెన్నులు అట్టల ను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీఈవో తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఈసందర్భ ముగా 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై తగు సూచనలు సల హాలను అందజేశారు. విద్యార్థులు సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈఏడాది మన జిల్లా ప్రథమ స్థానం లో ఉండాలన్న పట్టుదలతో ఉన్నా మన్నారు. ఈమేరకు పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు, మండల విద్యాశాఖ అధికారి(2) ఎస్ కొండలరావు, తది తరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షాకేంద్రాలనుసందర్శించిన ఎస్పీ

-పార్వతీపురం జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,

పార్వతీపురం, మార్చి 13, మేజర్ న్యూస్ :

ప్రశాంతవాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, తెలిపారు. మార్చి 13న గురువారం పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించినారు. పరీక్షా కేంద్రాల చుట్టూ వున్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరిక్షలు జరుగుతున్న తీరును జిల్లా ఎస్పీ పరిశీలించినారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. పరీక్ష జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్. అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకూడదన్నారు. తగిన ఎస్కార్ట్ తో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్ లను, ఇతర సిబ్బందిని తరువుగా తనిఖీ చేసి మొబైల్ ఫోన్ లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం

-మండల గృహనిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు వెల్లడి -వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనపు ఆర్థిక సహాయం -అదనపు ఆర్థిక సహాయముకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం -ఏ ఈ అఖిల్ నాయుడు

గరుగుబిల్లి,మార్చి13,మేజర్ న్యూస్:

పేదల నిర్మించుకునే పక్కా గృహాల నిర్మాణముకు సంబంధించి ప్రభు త్వం అదనపు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజ నీర్ వంగపండు అఖిల్ నాయుడు వెల్లడించారు. మండల కేంద్రంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో శు క్ర గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈమేరకు గృహ నిర్మా ణాలు చేపడుతున్న వారికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించ నున్న అదనపు ఆర్థిక సహాయము ను దశలవారీగా సంబంధిత గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారు ల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతుందని ఏఈ అఖిల్ నాయు డు తెలిపారు. బి సి, ఎస్ సి, ఎస్ టి, గృహ నిర్మాణ లబ్ధిదారుల యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అద నపు సాయం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం వినియోగించుకుని సొంత ఇంటికల సాకారం చేసుకోవా లని కోరారు. ఈమేరకు ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ప్రకారం బీసీలకు 50వేలు, ఎస్సీలకు 50 వేలు ఎస్టీలకు 75 వేలు రూపాయ లు, అదనపు ఆర్థిక సహాయమును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈసమా వేశంలో గృహ నిర్మాణ వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావు వున్నారు.

గిరిజన బాలిక కనిపించుటలేదు.

-ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు.-ఆచూకీ తెలపాలని వేడుకుంటున్న వైనం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 13 (మేజర్ న్యూస్).

శ్రీకాకుళం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గిరిజన బాలిక సోమవారం నుండి కనిపించడం లేదు. దీంతో ఆ గిరిజన బాలిక తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..... గుమ్మలక్ష్మీపురం మండలం, బాలేసు పంచాయతీ, గాండ్ర గ్రామానికి చెందిన మండంగి అంజలి (17) శ్రీకాకుళం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు రాస్తుంది. అంజలి సోమవారం లెక్కలు పరీక్ష రాసిన నుండి నేటి వరకు ఆచూకీ లేదని అంజలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అయితే అంజలి హాస్టల్లో కాకుండా తన స్నేహితురాలు అయిన నిమ్మక లావణ్య రూమ్లో ఉంటుందని, లావణ్య ఒక ప్రైవేటు హాస్పిటల్లో ల్యాబ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తుందని అన్నారు. ఎప్పటిలాగే అంజలి కళాశాలకు సోమవారం(10 న) వెళ్లి లెక్కలు పరీక్షను రాసి రూమ్ కి వెళ్ళేందుకు గాను లావణ్య పనిచేస్తున్న ప్రైవేటు హాస్పిటల్ దగ్గరకు వెళ్లి రూమ్ తాళం తీసుకొని వెళ్ళిందని అన్నారు. కానీ అంజలి మాత్రం అదే రోజు మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని అంజలి స్నేహితురాలు లావణ్య తమకు సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ మేరకు తాము హుటాహుటిన శ్రీకాకుళం బయలుదేరి వెళ్లి, తెలిసిన ప్రదేశాల్లో వెతికామని, చాలా దగ్గర వాకబ్ కూడా చేశామని అంజలి ఆచూకీ లభ్యం కాకపోవడంతో శ్రీకాకుళంలో పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు. కానీ తమ కుమార్తె అంజలి ఆచూకీ నేటి వరకు లభ్యం కాకపోవడంతో అంజలి తల్లిదండ్రులు శంకర్రావు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తె అంజలి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఈ నెంబర్కు6305077149 కి తెలియజేయగలరని వేడుకుంటున్నారు.

జిల్లా విద్యాశాఖ ఇలాకలలో అంతా నాదే అంతా నేనే

సీతానగరం/పార్వతిపురం మార్చ్ 13 మేజర్ న్యూస్..

పార్వతిపురం మన్యం జిల్లా విద్యాశాఖలో జిల్లా ఏర్పడి నుంచి అప్పటి వైఎస్ఆర్ నాడు నేడు కోసం నియమించిన ఒక ఉపాధ్యాయుడు ఇతడు మంచి కలెక్షన్ లో చేతివాటం ఉన్నవాడు నాడు నేడు లో ఒక్క పని కూడా ఎక్కడా పూర్తి చేయలేదని. అలా చేయకపోగా అక్కడ ఉన్న అధికారులను ఇతను గుప్పిటి లో ఉంచుకొని వాళ్లకి డబ్బులను ఎరగా చూపించి బిల్లులు చేయించుకున్నాడని ఆరోపణలు ఇప్పటికే ఆయన పైన ఉన్నాయి ఇదే తరుణంలో మీకు కావాల్సినవి నేను ఇస్తాను అక్కడి నుంచి స్టార్ట్ అయిన ప్రయాణము కొత్తగా వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి లను మరియు జిల్లా అధికారులను సైతం మభ్య పెట్టి మొదట్లోనే వారినినమ్మించి తన సొంత ఖర్చులతో గారడీ విద్య లెక్కలు చూపించి విద్యాశాఖలో కేక్ కటింగ్లు పుట్టిన రోజు ఫంక్షన్ లు పెళ్లి రోజు ఫంక్షన్లకు ఖర్చుపెట్టి అధికారులను బుట్టలో పడేస్తాడు విద్యాశాఖ వల్ల ఆ అధికారుల వలన ఎంత లాభం లేకపోతే ఎంత తినకపోతే ఇంత ఖర్చు చేస్తుంటారు పిల్లల భవిష్యత్తు గురించి పెట్టింది వీళ్ళు సొంత ఆఫీసుల్లాగా ప్రవర్తిస్తూ ఉంటారు తనమాటే జరిగేలా చక్రం తిప్పుతూ కనబడని అరాచకాలు చేస్తూ పైకి డేటా మొత్తం నా దగ్గరే ఉంది నన్నెవరూ ఏమీ చెయ్యలేరు అని కాలర్ ఎగారెస్తున్నాడు మరియు ప్రైవేటు పాఠశాలలకు లేని పరిమిషన్ లను లంచం తీసుకొని మెయింటైన్ చెయ్యడానికి జిల్లా కేంద్రం లో ఉంటూ విద్యశాఖ గ్రాంట్స్ బుక్కుతున్న బకాసురుడు కి పెద్ద అండ ఎవరు అని సహోద్యోగులు ఆరా తీస్తున్నారు. ఎటువంటి అధికారులైనా నమ్మించి మోసం చేయడంలో దిట్ట చదివింది ఎస్ జి టి అనుభవిస్తుంది నేనే డీఈవోను నేనే నాదే అంత అంటూ ఉంటాడని సహ ఉద్యోగులందిలో ఇదే మాట ఇతగాడి గురించి ఇదివరకు ఒక దినపత్రికలో రాసిన ఎవరో పట్టించుకోలేదని ఇతర ధీమా అధికారులు అసలు ఏం చేస్తున్నారు ఇతని ఏమీ చేయలేరా అందరిలో ఇది ఒక ప్రశ్నగా ఉండిపోయింది.

లక్ష్యం శతశాతం... పదిఫలితాలు

-కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలి -మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి -ప్రతి విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణులుకావాలి

గరుగుబిల్లి, మార్చి13, మేజర్ న్యూస్:

పదవ తరగతి పబ్లిక్ పరీ క్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించా లని,అదేవిధంగా ప్రతి విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణులు కావాలని మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు అన్నారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువు తున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షకు సంబంధించి అవసరమైన పెన్నులు, అట్టలను గురువారం పంపిణీ చేశా రు. ఈసందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సంబంధించి ఉపా ధ్యాయులకు తగు సూచనలు సల హాలను అందజేశారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు లక్ష్యంగా పనిచేయాలన్నా రు. ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధిం చాలన్నారు. శతశాతం లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకు ప్రత్యే క కార్యాచరణ నిర్వహణపై ప్రధానో పాధ్యాయులు కచ్చితమైన అవగా హన, శ్రద్ధవహించాలని స్పష్టం చేశా రు. విద్యార్థుల ఉత్తీర్ణతపై, అదే విధంగా వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు విద్యా ర్థుల సందేహాలను నివృత్తి చేయడం తో పాటు మంచి ఫలితాలు సాధిం చేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని కోరారు. శతశాతం ఫలితాలు సాధనే ప్రతీ ఒక్కరికీ ధ్యేయం కావాలని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో గరుగుబిల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ పాత్రుడు, ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్ర, సి ఆర్ పి బోను రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

-జిల్లా సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ ఎస్ రూపవతి. -విద్యార్థులకు పెన్నులు, అట్టలు, పంపిణీ. -పదవతరగతిలో శతశాతం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి .

సీతానగరం, మార్చి13, మేజర్ న్యూస్:

ఇష్టంతో చదివితే విషయ అవగాహన సులభంగా వస్తుందని తద్వారా మార్కులు సాధించవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ ఎస్ రూపవతి అన్నారు. మండల జోగంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాలను ఆమె గురువారం నాడు సందర్శించారు ఈ సందర్భంగా ఆమె చేతుల మీద పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు అట్టల ను పంపిణీ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై తగు సూచనలు సల హాలను అందజేశారు. విద్యార్థులు సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈఏడాది మన జిల్లా ప్రథమ స్థానం లో ఉండాలన్న పట్టుదలతో ఉన్నా మన్నారు. ఈమేరకు పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధు. వైస్ ప్రిన్సిపల్ ఈశ్వరరావు తోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

అమ్మకు అమృత పోషకాహార కిట్లు పంపిణీ

- సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి

పాచిపెంట, మార్చి 13, మేజర్ న్యూస్:

పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణీలలో రక్తహీనత నివారణలో భాగంగా అమ్మకు అమృత ఆహారం పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ఐసిడిఎస్ సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా రక్తహీనత నివారణకు అమ్మకు అమృత ఆహారం అను 83 కిట్లు మండలానికి పంపించడం జరిగిందని తెలిపారు. మండలంలో హెచ్ బి లెవెల్స్ తక్కువ ఉన్న గర్భిణీలు 83 మందికి ఈ కిట్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ పౌష్టికాహార చెట్లను అంగన్వాడి కార్యకర్తలకు అందజేయడం జరిగిందని తెలిపారు. పౌష్టికాహార కిట్లు యొక్క ఆవశ్యకతను తెలియజేసి గర్భిణీలు వాటినే ఏ విధంగా ఉపయోగించుకోవాలి అని చెప్పడం జరిగింది. ఆ యాప్ పౌష్టికాహార కిట్లులో ఉన్న ఆహార పదార్థాలు 1.వేరుశెనగ మరియు 2అవిసె చెక్కిలు,3.9 రకాల చిరుదన్యాలతో చేసిన బిస్కెట్లు, 4.స్వీట్ ఉసిరి, 5 జొన్న మరియు 6. కొబ్బరి %ఉ%బెల్లం తో చేసిన ఉండలు,7.బియ్యం,శెనగపప్పు తో చేసిన జంతికలు, 8.నువ్వులతో చేసిన చెక్కిలు 8 రకాల పదార్థాలు ఉంటాయని తెలిపారు. వీటిని అంగన్వాడీ కార్యకర్తల ద్వారా గర్భిణీలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరణ

-పాచిపెంట ఎంపీడీవో బీజే పాత్రో ప్రకటన

పాచిపెంట, మార్చి 13, మేజర్ న్యూస్:-

స్వయం ఉపాధి పథకం అమలుపరిచేందుకు ప్రభుత్వం వెనుకబడిన తరగతులు వారికి అలాగే అగ్రవర్ణాలలో పేదలకు సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తులు స్వీకరించబడునని పాచిపెంట ఎంపీడీవో బి జే పాత్రో ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ 21 నుంచి 60 సంవత్సరాల లోపు గల బీసీ, ఇబీసీ కి చెందిన పేదలు ఈ నెల 22 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. డి ఫార్మసీ,బి ఫార్మసీ చేసియున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం మెడికల్ షాపులు నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే దరఖాస్తు తో పాటు రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు అటాచ్ చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే టైలరింగ్ శిక్షణ కూడా ఇవ్వబడుతుందని దానికోసం దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం ఎంపీడీవోను సంప్రదించాలని కోరారు

బీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ స్టాండ్ నిర్మించడం అభినందనీయం

-సైకిల్ షెడ్ ను ప్రారంభించిన డి ఈ ఓ డాక్టర్ తిరుపతినాయుడు - బీల పద్మావతి, సత్యన్నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ స్టాండ్ నిర్మాణం

గరుగుబిల్లి,మార్చి13,మేజర్ న్యూస్:

బీల పద్మావతి, సత్యనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణం చేపట్టడం అభినంద నీయమని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీల పద్మావతి,సత్యన్నారాయణ ఫౌండే షన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన సైకిల్ స్టాండ్ ను గురువారం డి ఈ ఓ డాక్టర్ తిరుపతినాయుడు ప్రారంభిం చారు. ఈసందర్భముగా డి ఈ ఓ తిరుపతినాయుడు పాఠశాల ఆవ రణలో సైకిల్ స్టాండ్ నిర్మాణం చేపట్టడం ఎంతో ఉపయోగం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు, ఎం ఈ ఓ(2) కె కొండలరావు, ఎస్ ఎమ్ సి చైర్మన్ ఇజ్జురోతు స్వాతి, ఉపాధ్యాయులు కల్లూరి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరణ

-ఎంపీడీవో పి త్రివిక్రమార్కరావు

సీతానగరం మార్చి 13, మేజర్ న్యూస్:-

స్వయం ఉపాధి పథకం అమలుపరిచేందుకు ప్రభుత్వం వెనుకబడిన తరగతులు వారికి అలాగే అగ్రవర్ణాలలో పేదలకు సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తులు స్వీకరించబడునని ఎంపీడీవో పి త్రివిక్రమార్కరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు 21 నుంచి 60 సంవత్సరాల లోపు గల బీసీ, ఇబీసీ కి చెందిన పేదలు ఈ నెల 22 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. డి ఫార్మసీ,బి ఫార్మసీ చేసియున్న నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం మెడికల్ షాపులు నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే దరఖాస్తు తో పాటు రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు అటాచ్ చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే టైలరింగ్ శిక్షణ కూడా ఇవ్వబడుతుందని దానికోసం దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు

ఘనంగా జరిగిన పదో తరగతి వీడ్కోలు రోజు.

సీతానగరం మార్చి 13 మేజర్ న్యూస్

ఉత్సాహంగా ఉల్లాసంగా 10 వ తరగతి వీడ్కోలు కార్యక్రమం గురువారం సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లా ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు వంద శాతం 10 వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత పొందాలని ఆకాక్షించారు. విద్యార్థులు 10 వ తరగతి తర్వాత విద్యలోనే కొనసాగి ఉన్నత స్థానాల్లో ఎదగాలని కోరారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అనంతరం విద్యార్థులు నృత్యాలతో అలరించలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిటి మాస్టర్. శీను తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

మండల పరిషత్ కార్యాలయంలో రక్తదానం శిబిరం.

సీతానగరం మార్చ్ 13 మేజర్ న్యూస్.

జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు సీతానగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మండల అభివృద్ధి అధికారి పి త్రివిక్రమారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది . పలు గ్రామాల్లో యువకులు కలిపి 11 మంది రక్తదానం చేశారు . ఈ కార్యక్రమంలో ఏవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్. మండలంలో రెండు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లావణ్య.పావని. ఉషారాణి . ఈవో సూర్యనారాయణ. ఎస్వీ రమణ తో పాటు మిగతా వైద్య సిబ్బంది పలు గ్రామాలు సర్పంచులు. ఏఎన్ఎంలు. ఆశ వర్కర్లు సచివాలయ మండల పరిషత్ అధికారులు తదితరు పాల్గొన్నారు

మండలంలో పలు హాస్టళ్లను సందర్శించిన స్టేట్ ఫుడ్ కమీషన్ సభ్యులులి

సీతానగరం, మార్చి 13 , మేజర్ న్యూస్:

స్టేట్ ఫుడ్ కమీషన్ సభ్యులు బి.కాంతారావు పర్యటనలో భాగంగా మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను. ప్రతిభ పాఠశాల. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం. మరిపివలస మహిళ హాస్టళ్లను ఆయన సందర్శించారు ఈ మేరకు స్టాక్ రిజిస్టర్ లు, ఫుడ్ క్వాలిటీ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి ఆయన పిల్లలందరితో కలిసి మాట్లాడారు.పదవ తరగతి విద్యార్థినిలకు మంచి రిజల్ట్ తీసుకురావడానికి తగు సూచనలు ఇస్తూ, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారిణి సూరిదేముడు, సమగ్ర శిక్ష జిసిడిఓ మధు కిషోర్ , పాఠశాల ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య, మధు తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దాతలు విరాళాలతో ష్టడీ చైర్లు మంజూరు.

కొత్తూరు మార్చి 13(మేజర్ న్యూస్)

ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ష్టడీ అవర్ లో చదువుకోసం ష్టడీ కుర్చీలు కొనుగోలు కోసం దాతలు విరాళాలు ఇచ్చిన 1లక్షా ఇరవై ఐదు వేల రూపాయలతో 125 ష్టడీ చైర్స్ కొనుగోలు చేసామని అన్నారు. ఈ కుర్చీలు కొనుగోలు చేయడానికి విరాళాలు ఇచ్చిన 16మంది దాతలకు పాఠశాల హెచ్ యం వై గోవిందరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ష్టడీ అవర్ లో 125మంది విద్యార్థులు నెలకూర్చొని చదువు కోవడం ఇబ్బంది గా ఉంటుందని అందువలన కుర్చీలు కొనుగోలు కోసం దాతలు కు కోరిన వెంటనే స్పందించిందుకు వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విధ్యార్థుల తో అన్నారు.ఈ విధంగా ప్రజల సహకారం అందిస్తే పాఠశాల ని ఉన్నత శిఖరాలకు చేర్చవచ్చునని హెచ్ యం గోవిందరావు అన్నారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బి రవికుమార్, కోడూరు గోవిందరావు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

బలగ జంక్షన్ లో శ్రీ సీతారాములయం పునః ప్రతిష్ఠ:

శ్రీకాకుళం బలగ, గురువారం 13, మార్చి 2025

శ్రీకాకుళం కార్పొరేషన్ బలగ జంక్షన్ లో పూర్వ దేవాలయం సంప్రోక్షణ పునర్నిర్మాణం చేసి, పాలరాతితో శ్రీ సీతారామ,ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం 3 రోజులు కార్యక్రమం లో భాగంగా గురువారం వేద మంత్రోచ్ఛారణ తో వేదపండితులు చే గణపతి పూజ,మండపారాధన,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారాముల కళ్యాణం, తదుపరి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియచేసారు.

ఇద్దరు చిన్నారులను బలిగొన్న కూల్డింక్ మూత, పల్లి గింజ

శ్రీకాకుళం బలగ బుధవారం 13 మార్చి 2025

చిన్నపిల్లలకు ఏది తినాలో ఏది తినకూడదు తెలియదు. కనిపించిన ప్రతిదీ నోట్లో పెట్టుకుంటారు. అందుకనే పిల్లల తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలో నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలి అని పూర్వం పెద్దలు చెప్పేవారు. పూర్వకాలంలో ఉమ్మడి కుటుంబాలు లో పిల్లలును శ్రద్ధగా చూసుకునే పెద్దలమధ్యలో ఉండటం వలన తగు జాగ్రత్తలు పాటించేవారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లేక చిన్న కుటుంబాలు ఉం డటం వలన, పిల్లలను చిన్న నాటి నుండే కేర్ సెంటర్లు, హాస్టళ్లు లో వేయటం చేత వారికి బంధాలు అను బంధాలు, కుటుంబ విలువలు తెలియకనే, తల్లితండ్రులకు దూరంగా వున్న పిల్లలు ఆత్మ న్యూన్యతా భావం చెంది అనేక అనర్థాలకు తవు తీస్తున్నది. తాజాగా బాటిల్ మూత మింగి ఓ చిన్నారి, మరియు గొంతులో పల్లీ గింజ ఇరుక్కుని ఓ బాలుడు మృతి చెందారు. మంచిర్యాల (డి) ఉట్కూరు లో రుద్ర ఆయాన్ 9 నెలలు చిన్నారి సీతలపానియం మూత మింగి చనిపోగా, మహబూబాబాద్ జిల్లా నాయకపల్లిలో అక్షయ్ 18 నెలలు అక్షయ అనే బాలుడు గొంతులో పల్లీ గింజ ఇరుక్కుని ఊపిరాడక చనిపోయారు. చిన్న ప్రాయంలోనే విగత జీవులుగా మారిన పిల్లల తల్లితండ్రులు కుటుంబసభ్యులు మనో వ్యధ వర్ణనాతీతం. అందుకనే చిన్నపిల్లలను ఎల్లవేళలా కంటి రెప్ప వలె పర్యవేక్షిస్తు ఉండాలని పూర్వం పెద్దలు చెప్పేవారు.

శ్రీకాకుళంలో శనివారం నియోజకవర్గం ప్రజా దర్బార్.

బలగ, మార్చి 13, మేజర్ న్యూస్

శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గుండు శంకర్ విశాఖ ఏ కాలనీలో ఆఫీసులో శనివారం ఉదయం 9 గంటల నుండి అందుబాటులో ఉంటారని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. శ్రీకాకుళ పట్టణం, గార, శ్రీకాకుళం రూరల్ మండలంలోని ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే, పరిశీలించి, పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని, ఈ ప్రజా దర్బార్ వేదికను అందరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలియజేశారు.

త్రిభాషా విధానానికి సుధా మూర్తి మద్దతు

బలగ, మార్చి 13, మేజర్ న్యూస్

జాతీయ విద్య విధానములోని త్రిభాషా విధానం పాలసీకి ఇన్ఫోసిస్ కో ఫౌండర్, నారాయణమూర్తి భార్య సుధా మూర్తి మద్దతు తెలిపారు. దీంతో పిల్లలు చాలా నేర్చుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. తనకు 8 భాషలు తెలుసునని చెప్పారు. కాగా ఈ విధానాన్ని తమిళనాడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్రం కావాలనే తమపై మూడో భాషను రుద్దే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

సురక్షితంగా డ్రైవింగ్ చేయాలి

-జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం బ్యూరో, మార్చి 13, మేజర్ న్యూస్ :

డ్రైవింగ్ నేర్చుకున్న వారంతా సురక్షితంగా డ్రైవింగ్ చేయాలనీ, అలాగే రహదారి భద్రత కోసం అమలులో నున్న నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. జి.ఎం.ఆర్ సంస్థ సి.ఎస్.ఆర్ క్రింద భోగాపురం మండలం గూడెపువలస, ఆర్ అండ్ ఆర్ కాలనీలకు చెందిన యువతకు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లో నెల రోజుల పాటు 50 మంది యువకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ పొందిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గురువారం ఆయన ఛాంబర్ లో సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన వారంతా స్వయం ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. శిక్షణ లో డ్రైవింగ్ తో పాటు వాహన మరమ్మత్తులు , లీగల్ అంశాలు, రహదారి భారత , సైకాలజీ తదితర అంశాల పై కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని జి.ఎం.ఆర్ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్క్వెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, ఏ ఎల్ డి.ఎం వై.డి. ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు సమగ్ర దర్యాప్తు చెయ్యాలి : భీశెట్టి బాబ్జి

విజయనగరం టౌన్ , మార్చి13 , మేజర్ న్యూస్ :

ఉత్సాహంగా ముచ్చట పడి కె.టి.ఎమ్.డ్యూక్,250 బిఎస్6 మోటర్ బైక్ కొనుక్కుంటే వినియోగదారుల నుండి పూర్తిగా డబ్బులు తీసుకొని బైక్ ఇచ్చి వినియోగదారుల పేరుతో ఫోర్జరీ సంతకాలతో వారిపేరుతో షోరూం సిబ్బందే ఫైనాన్స్ తీసుకొని వినియోగదారుల ను ముప్పు తిప్పలు పెడితున్న విజయనగరం పట్టణములో ఉన్న కె.టి.ఎమ్ షోరూం పై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి బాధితుల కు తగిన న్యాయం చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రెండవ పట్టణ పోలీసులను కోరారు గురువారం బాధితులు మొకర శ్రీనివాసరావు,చందక కోటేశ్వరరావు,భీశెట్టి ని కలిసి తమకు జరిగిన అన్యాయం తీరుని వివరించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ కె.టి.ఎమ్.షోరూం పెద్ద కుంభకోణానికి తెర తీసినట్టు కనిపిస్తుందని బైక్ పై మోజు పడ్డ యువతను ఈ రకంగా మోసం చెయ్యడం సరికాదని,ఫెక్ ఎన్. ఓ.సి లు వినియోగదారుల కు ఇచ్చారని,వినియోగదారుల సంతకాలు లేకుండా ఫైనాన్స్ కంపిని డబ్బులు ఎవరికి చెల్లించిందో తెలియకుండా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి డిమాండ్ చేస్తున్నారని మోసపోయిన వారి సంఖ్య ఎక్కువుగా ఉందని ఇది మంచి పద్ధతి కాదని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినా బాధితులకు న్యాయం జరగలేదని త్వరలోనే మోసపోయిన వారితో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ని కలిసి వివరిస్తానని భీశెట్టి అన్నారు,మార్కెట్లో మోసాలకు అంతులేదని వినియోగదారులు ప్రతి కొనుగోలు,అమ్మకాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని భీశెట్టి కోరారు,

ఎస్ఎస్సీ అధికారిగా సారిపల్లి యువకుడు

-మొట్టమొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2 పోస్టుకు ఎంపిక-అభినందనలతో ముంచెత్తుతున్న గ్రామస్తులు

నెల్లిమర్ల, మార్చి 13, మేజర్ న్యూస్ :

మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణుడై గ్రూప్-2 కేడర్‌లో ట్యాక్స్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దళిత వ్యవసాయ కూలీ కుమారుడైన లింగాల భాస్కరరావు తన తొలి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించడం విశేషం. వివరాల్లోకి వెళితే%ూ%సారిపల్లి గ్రామానికి చెందిన లింగాల రామారావు, పున్నమ్మ దంపతుల కుమారుడు భాస్కరరావు, గతేడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన %ూజ% పరీక్షకు హాజరై, ఈ నెల 12న ప్రకటించిన ఫలితాల్లో గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యారు. కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి(సీడీబీటీ) విభాగంలో ట్యాక్స్ అసిస్టెంట్‌గా నియామకం పొందారు. 8వ తరగతి వరకు సారిపల్లి గ్రామంలోనే విద్యనభ్యసించిన భాస్కరరావు, 9వ తరగతిలో నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందారు. అనంతరం ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన భాస్కరరావు, నిరంతర కృషితో ఈ ఘనత సాధించారు. ఈ విజయంతో గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. గ్రామ యువత భాస్కరరావును ఆదర్శంగా తీసుకుని, ఆయన వంటి విజయాన్ని సాధించాలని పెద్దలు సూచిస్తున్నారు.

యువత లేని యువ పోరు

విజయనగరం టౌన్ , మార్చి 13 , మేజర్ న్యూస్:

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి తలపెట్టినటువంటి యువ పోరు కార్యక్రమం విఫలం అయిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పిల్ల నవీన్ కుమార్ అన్నారుభారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పిల్ల నవీన్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ గత ఐదు సంవత్సరాలలో విద్యార్థులకు గాని యువకుల గాని ఎటువంటి మేలు చేయలేదని విద్యార్థులను యువకులను తప్పుదారి పట్టించే విధంగా పరిపాలన చేసిందని పేర్కొన్నారు యువత యువకులను మోసం చేస్తూ నిరుద్యోగత పెంచడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం కి రావడం కేవలం వైఎస్ఆర్సిపి యొక్క పరిపాలనలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి యువతకు ఇచ్చిన హామీల్లో ముఖ్యమైనవి ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన జాబు క్యాలెండర్ విడుదల చేస్తున్నానటువంటి జగన్మోహన్ రెడ్డి గారు దాదాపు 5 సంవత్సరాలు పరిపాలించిన కూడా కేవలం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. నిరుద్యోగిత పెరిగిందని దాంతోపాటు యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసై గంజాయి పెంచడంలో దేశంలోని నెంబర్ 1స్థానంగా నిలిచిన ఘనత కేవలం వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు .దాదాపు 4200 కోట్లు ఫీజు రియాల్బిమెంటు స్కాలర్షిప్పు బకాయిలు ఉన్న బటన్ నొక్కడం గానీ ఏ ఒక్క రూపాయి కూడా తల్లిదండ్రులు గాని కళాశాల మేనేజ్మెంట్ గాని ఒక్క రూపాయి కూడా చేరలేదన్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వం ఏర్పాటు దాదాపు 8 నెలల్లోనే అంచలంచెలుగా ఫీజు నుంచి స్కాలర్షిప్పు విడుదల చేస్తూ విద్యార్థులను యువతను మంచి మార్గంలో నడిపించే విధంగా అన్ని విధాలుగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్లో అనేక ప్రతిష్టాత్మకంగా ఉన్నటువంటి ఎయిడెడ్ పాఠశాలలు , కళాశాలలను మూసివేసిన ఘనత కేవలం అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి సాధ్యమైందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజన రమణ, యువమోర్చా నాయకులు గిరీష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు

మొల్ల జీవితం నేటి రచయితలకు ఆదర్శం

-రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు

బాడంగి, మార్చి 13, మేజర్ న్యూస్:

విజయనగరం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగినటువంటి కవయిత్రి శ్రీ మొల్లమాంబ జయంతోత్సవం కార్యక్రమంలో విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ , డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి , మార్క్వెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు , కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అనురాధ బేగంతో కలిసి తాను పాల్గొన్నట్లు బాడంగి మండలం కోడూరు గ్రామానికి చెందినా రాష్ట్ర కొప్పల వేలమా కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు తెలిపారు గురువారం ఆయన సూర్యా ప్రతినిధితో చర్వని ద్వారా మాట్లాడుతూ భారతీయ సాహిత్య రంగంలో రామాయణం ఎంత ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందో, రచయిత్రి మొల్ల కూడా అంతే స్థానం సంపాదించుకుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు అని ఆయన అన్నారు చరిత్రకారులతో సమానమైనటువంటి స్థానం సంపాదించుకున్న మొల్ల జీవితం నేటి రచయిత్రులకు ఆదర్శం అని ఆయన అన్నారు లింగ వివక్షని, కుల వ్యవస్థని కూల్చడానికి ఎంతగానో కృషి చేసింది. ఇతిహాసాన్ని సైతం అర్థమయ్యే సాధారణ భాషలో రాయటంలో మొల్ల ప్రసిద్ధిగాంచింది. అటువంటి ఘన కీర్తి చరిత్రగాంచిన మొల్ల జయంతి వేడుకల్లో పాల్గొనడం నాకెంతో గర్వకారణంగా ఉంది అని ఆయన చెప్పారు ముందుగా ఆయన జిల్లా కలెక్టర్ గారితో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి మొల్ల చిత్రపటమునకు పూలమాలలు వేసినట్లు తెలిపారు

విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ

బాడంగి, మార్చి 13, మేజర్ న్యూస్:

బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు గురువారం ఉచితంగా కంటి తనిఖీలు చేపట్టి దృష్టిలోపం ఉన్న 15 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు చేతులు మీదుగా అందజేశారు ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్స్, టీవీలకు దూరంగా ఉండి పోషకాహారం తీసుకుంటే డ్రష్టి సమస్యలు మన దరికి చేరవని కంటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో వారి తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

-స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి- ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి, మార్చి 13, మేజర్ న్యూస్:

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని అదేవిధంగా అధికారులు ప్రజాప్రతినిధులు తో కలిసి సమన్వయంతో పనిచేసి ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమమును మండలంలోని అన్ని గ్రామాల్లోని విజయవంత చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు అందరితో కలిసి గ్రామాల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఊరుని ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా తీర్చేదిద్దాలని ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్నటువంటి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనేటటువంటి కార్యక్రమంలో మన మండలంలో కూడా అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి గజరాయనివలస గ్రామ సబ్ స్టేషన్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు అలాగే నవోదయమనేటటువంటి కార్యక్రమం అనగా నాటు సారా రహిత మండలంగా తీర్చిదిద్దే విధంగా ప్రతి గ్రామపంచాయతీలో చర్యలు చేపట్టాలని కోరారు గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు మండలంలో నిర్వహిస్తున్నటువంటి అన్నీ సర్వేలు కార్యక్రమాలు సకాలంలో పారదర్శకంగా పూర్తి చేయాలని తెలిపారు ఈ నెల 15 తేదీన నిర్వహిస్తున్నటువంటి సర్వసభ్య సమావేశం కి అందరూ హాజరవ్వాలని వారు వారి ప్రగతి నివేదికలు తీసుకురావాలన్నారు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్నటువంటి ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ లో ప్రతి రైతు రిజిస్టర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పీఎం సూర్య ఘర్ పథకంలో కచ్చితంగా అవకాశం ఉన్నటువంటి అర్హత ఉన్నటువంటి ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు దీనిని వినియోగించుకోవాలని కోరారు

జాబ్ క్యాలెండర్ పేరుతో వంచన చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

బాడంగి, మార్చి 13, మేజర్ న్యూస్:

2019 ఎన్నికల సమయంలో వైకాపా పార్టీ ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తాను అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ను ఇవ్వకుండా యువతీ యువకులు ను దారుణంగా మోసం చేసింది వైకాపా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని బొబ్బిలి నియోజకవర్గం నవ్యాంధ్ర ప్రదేశ్ నిరుద్యోగ సంఘం అధ్యక్షుడు చింతాడ రమేష్ అన్నారు గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఈ నెల 12వతేదీన మరలా యువత పోరు అనే పేరుతో మరలా ఈ రాష్ట్రంలో యువతీ యువకులు ను మోసం చేయడానికి వైకాపా పార్టీ వాళ్లు రోడ్డు ఎక్కటం సిగ్గు మాలిన చర్య అని ఆయన విమర్శించారు ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారిని నమ్మే రోజులు పోయాయి అని ఆయన అన్నారు

గుండెలాటిదే కిడ్నీ: డాక్టర్ శ్రీకాంత్ జాడ

విజయనగరం టౌన్, మార్చి 13, మేజర్ న్యూస్:

మన శరీరంలోని అన్ని అవయవాల్లో మూత్రపిండాలు కూడా అత్యంత ప్రధానమైనవనీ అవి పనిచేయకపోతే మన శరీరంలో అనేక అవయవాలు దెబ్బతింటాయని ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ జాడ పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో గురజాడ స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉండేది పిడికెడే అయినా కిడ్నీలు చేసే పనులు చాలా గొప్పవి. జీవక్రియల్లో భాగంగా పుట్టుకొచ్చే వ్యర్థాలను రక్తంలోంచి వడగట్టి, వాటిని మూత్రం రూపంలో బయటకు వెళ్లగొడతాయి అని అన్నారు. శరీరంలో ద్రవాల మోతాదులను నియంత్రిస్తాయని, సోడియం, పొటాషియం, క్యాల్షియం వంటి ఖనిజాలను సమతులంగా ఉంచుతాయని పేర్కొన్నారు. రెనిన్ వంటి హార్మోన్ల ఉత్పత్తితో రక్తపోటును అదుపు చేస్తాయని హిమోగ్లోబిన్ సంశ్లేషణకు తోడ్పడే ఎరిత్రోపాయిటిన్ హార్మోన్ ను విడుదల చేయటం.. వీటి ఘనతే అని అన్నారు.శరీరం పరిశుభ్రంగా ఉండేలా.. సక్రమంగా, సజావుగా పనిచేసేలా చూస్తాయని మనకోసం నిరంతరం ఇంతగా శ్రమించే కిడ్నీలను కాపాడుకోవటం మన విధి గా భావించాలన్నారు . గుండె లాంటిదే కిడ్నీ కూడా, కిడ్నీల సమస్యలు రావడానికి మన జీవనశైలే ప్రధాన కారణమనేది తెలుసుకోవాలని అన్నారు అనేక ఆరోగ్య సమస్యలు కూడా కిడ్నీలపై ప్రభావం చూపిస్తాయని, అందుకేఆరోగ్యంగా ఉంటేనే కిడ్నీలు సరిగా పనిచేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ ను పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప , సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు

ఇంటర్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం.

-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ.

మెరకముడిదాం మార్చి13 మేజర్ న్యూస్

గర్భాం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డివిఎస్ అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఇసి గ్రూపులలో ఉచిత విద్య ప్రవేశం పొందగోరు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోధన ఇంగ్లీష్ మాధ్యమంలో మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ ప్రవేశం పొందగోరు విద్యార్థులు జిల్లా లో గుర్తింపు పొందిన ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల నుంచి 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులు అన్నారు. అర్హత గలిగిన విద్యార్థులు %ఖ్జాం://ఖజూఎం.ఖజూఎటం.అఅ% మరియు %ఖ్జాం.//ఎంవ.ఖజూ.స్రశీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేయుగోరు విద్యార్థులు ఒ సి, బిసి, ఈ డబ్లూ యస్ విద్యార్థులు అయితే 200 రూపాయులు, యస్ సి, యస్ టి వారు 150 రూపాయులును ప్రవేశ రుసుం గా చెల్లించాలని అన్నారు.17-3-2025 నుండి 22-5-2025 వరకూ నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డు లను ఉపయోగించి గేట్ వే ద్యారా ప్రవేశ రుసుం ను చెల్లించిన తరవాత వారికి ఒక జనరల్ నంబర్ కేటాయించబడుతుందని , ఆ నంబర్ ద్యారా పైన పేర్కొన్న వెబ్ సైట్ తో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రవేశాలు మెరిట్ జాబితా ఆధారంగా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. సలహాలు పొందగోరే వారు మండల, జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని ప్రిన్సి పాల్ డివిఎస్ అరుణ సూచించారు.

గురువారం,శుక్రవారం తాగునీటి పంపిణీకి అంతరాయం

విజయనగరం కార్పోరేషన్, మార్చి 13, మేజర్ న్యూస్:

మధుపాడ వాటర్ రిజర్వాయర్ నుండి విజయనగరానికి నీటి పంపిణీ జరపాల్సిన 750 కే.వి ట్రాన్స్ఫార్మ ర్ మరమత్తులకు గురైందని, దీంతో నగరంలో కొన్నిచోట్ల గురువారం,శుక్రవారం తాగునీటి పంపిణీకి అంతరాయం ఏర్పడిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్ మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పనులు పూర్తయిన వెంటనే ఆయా ప్రాంతాలకు నీటి పంపిణీ యదాతథం చేస్తామని తెలిపారు. 30,35, 36, 38, 39, 40, 45, 46, 47, పూర్తి డివిజన్లలో, 41 44 డివిజన్లో కొన్ని ప్రాంతాలలో తాగునీటి పంపిణీకి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు నీటి పంపిణీ చేపడతామన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజలు సహకరించాలని కోరారు.

వైసీపీ ఉనికి కోసం పోరాటాలు : కిమిడి

చీపురుపల్లి, మార్చి 13 మేజర్ న్యూస్:

గత ఐదేళ్ల పాలనలో పేదలను ఉన్నత విద్యకు దూరం చేసి, నేడు ఉనికి కాపాడుకోవడానికి వైసిపి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున ఎద్దేవా చేశారు. గురువారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖను పూర్తిగా భ్రష్టు పట్టించి ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలకులు జీవోలు ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదనేది నిజం కదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఏమి ఎరగనట్టు ధర్నాలు చేస్తున్న వైసిపి నేతలు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ ను రద్దు చేసి పేదలకు అన్యాయం చేయలేదా అని ప్రశ్నించారు.విద్యార్థులకు ఇచ్చే చిక్కీలు, గుడ్లు పై జగన్ ఫోటోలు, స్టికర్లు వేసుకొని ప్రచార ఆర్భాటాలకు పోవడం నిజం కాదా అని ప్రశ్నించారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని బకాయిలను విడతల వారీగా కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. విద్యాలయాలలో పార్టీ రంగులకు అతీతంగా విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు, యూనిఫారాలను సరఫరా చేయడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారన్నారు. విద్యాశాఖ ప్రక్షాళన దిశగా లోకేష్ అడుగులు వేగంగా వేస్తున్నారని చెప్పారు. వైసీపీ నాయకులు విద్యా శాఖలో అమలు చేసిన అనాలోచిత విధానాలతో పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. వైసిపి పార్టీని ప్రజలు మర్చిపోతున్న తరుణంలో ఆ పార్టీ నాయకులు హడావిడిగా ధర్నాలు పేరుతో రోడ్డు ఎక్కుతున్నారన్నారని విమర్శించారు.

పిఠాపురం సభ విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు

-ఎమ్మెల్యే లోకం నాగమాధవి

నెల్లిమర్ల, మార్చి 13, మేజర్ న్యూస్:

పిఠాపురంలో 14న నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతానికి విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. భోగాపురం నుంచి పిఠాపురం వరకూ జనసేన ఆత్మగౌరవ యాత్రకి భారీ ర్యాలీతో తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. కార్లు, వేలాది బైక్ లతో వెళ్లనున్నట్లు చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వీధి నుంచి జనసైనికులు భారీ ఎత్తున తరలి వస్తారని తెలిపారు. 14 తేదిన పిఠాపురంలో నిర్వహించనున్న ఆత్మగౌరవ సభను నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో విజయవంతం చేస్తామని చెప్పారు.

10వ తరగతి పరీక్షలకు 633 మంది విద్యార్థులు

-ఎంఈఓ లు సిహెచ్. చంద్రశేఖర్ టీ ధర్మ శ్రీను లు.



మెరకముడిదాం మార్చి 13 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండలంలో మార్చి 17 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగునున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలం మొత్తం మీద 633 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఎంఈఓ లు సిహెచ్. చంద్రశేఖర్, టి.ధర్మ శ్రీనులు ఒక ప్రకటనలో తెలియజేశారు. పబ్లిక్ ఎగ్జామ్స్ జరిగే సెంటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 168 మంది. ప్రైవేట్ విద్యార్థులు 6 మంది. ఏపీ మోడల్ స్కూల్లో రెగ్యులర్ విద్యార్థులు 199 మంది. మెరక ముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 260 మంది విద్యార్థులు మొత్తం 633 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా మెడికల్ కిట్లు, ఎలక్ట్రిసిటీ సదుపాయము, మంచినీటి సదుపాయం సమకూర్చినట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ వారికి అభ్యర్థన చేశామన్నారు. ఆధికారుల సూచనలతో పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ విధించుటకు పోలీసు వారికి అభ్యర్థన చేయడం జరిగిందని ఎంఈవోలు చంద్రశేఖర్, ధర్మ శ్రీను లు వెల్లడించారు.

శివలింగంపై లేలేత కిరణాలు

- శివలింగాన్ని తాకుతున్న సూర్యకిరణాలు

పూసపాటిరేగ, మార్చి 13, మేజర్ న్యూస్:

పూసపాటిరేగ పురాతన శివాలయంలో ఉదయభానుడి లేలేత కిరణాలు శివలింగంపై తాకడంతో భక్తులు ఈ దృశ్యాన్ని తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. గత కొన్ని నెలలుగా ప్రతిరోజు సూర్యకిరణాలు శివలింగంపై తాకుతూ వస్తున్నాయి. దీనితో ప్రతి సోమవారం శివాభిషేకాలు చేసేందుకు వస్తున్న భక్తులు ఈ దృశ్యాన్ని ఆస్వాదిస్తూ శివాలయంలో పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో వస్తున్నారు. మరికొందరు భక్తులు శివుని ప్రీతికర రోజైనా సోమవారమే కాకుండా మిగిలిన రోజుల్లో కూడా శివాలయానికి వచ్చి సూర్యకిరణాలు శివలింగంపై పడే సమయంలో కూడా భక్తులు ప్రత్యేక పూజలు కూడా చేస్తున్నారు. ఇలా ఈ అరుదైన దృశ్యాలను భక్తుల తిలకించి అభిషేక ప్రియునికి మహిమాన్విత శక్తి కలిగిన శివాలయంగా భక్తులు చేస్తుండడం గమనార్హం.

రెస్కోలో అక్రమాలపై చర్యలు తీసుకోండి

చీపురుపల్లి మార్చి 13 మేజర్ న్యూస్ :

చీపురుపల్లి ఆర్ఇసీఎస్ (రెస్కో) లో జరిగిన అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు డిమాండ్ చేశారు. సంస్థలో లక్షలాది రూపాయల కుంభకోణానికి పాల్పడిన అవినీతి అధికారి, సంస్థ ఎం డి ని పాలకులు, అధికారులు ఎలా కొనసాగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చీపురుపల్లి ఆర్ఇసిఎస్ లో ఉద్యోగాల నియామకాల కొరకు నకిలీ సర్టిఫికెట్లను అందజేసిన వాటికి ఉద్యోగాలను అమ్ముకొని లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడిన ఎం డి గత ఎనిమిదేళ్లుగా అదే పదవిలో అధికారులు, పాలకులు ఎందుకు కొనసాగిస్తున్నారన్నారు. ఆర్ ఇ సి ఎస్ లో జరిగిన టెండర్ల కుంభకోణంలో కూడా ఎండి పాత్ర ఉందన్నారు. ఆయన అక్రమాలపై విజిలెన్స్ అధికారులు చేసిన దర్యాప్తులో నిజాలు తేలినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులకు వత్తాసు పలకడంతో ఆయనను పదవిలో కొనసాగిస్తున్నారని అప్పారావు ఆరోపించారు. అదే క్రమంలో ప్రస్తుత కూటమి నాయకులు చెప్పిన ఏడు మందికి కూడా ఎండి అక్రమంగా ఉద్యోగాల నియమకం చేపట్టారని ఆయన ఆరోపించారు. ఎండి అక్రమాల పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీ ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు ట్రాఫిక్ నియంత్రణకి చర్యలు తీసుకోవాలి

లక్కవరపుకోట మార్చి 13, మేజర్ న్యూస్:

మండలములోని జమ్మదేవిపేట పంచాయతీ పరిధి విశాఖ అరకు ప్రధాన రహదారి పై గల గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద నిత్యమూ ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనాల రాక పోకలకు అంతరాయం ఏర్పడుతుండడం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు నాల్గు రోడ్ల జంక్షన్ కావడం వలన దాసులు పాలెం ఆర్ జి పేట ఇటు కొత్తవలస అటు ఎస్ కోట ప్రాంతాల నుంచి వాహనాలు నిత్యం వస్తూ పోతూ ఉంటాయి ముక్యంగా శ్రీ రామ్ పురం ఆర్ జి పేట గ్రామాల పరిధిలో గల ఫెర్రో అల్లోయ్స్ కంపెనీ లకు భారీ బరువుతో వచ్చే పెద్ద లారీ ల రాకపోకలు ఎక్కువ గా ఉండటం ఇవి రైల్ వే ట్రాక్ దాటి వెళ్ళవలసి వుండడటం అప్పుడప్పుడు ట్రైన్స్ వచ్చేసమయంలో గేట్ వేసే సమయం లో ఇక్కడ బార్ వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది ఒక్కోసారి లారీ లు అడ్డముగా బ్రేక్ డౌన్ అయిన సందర్భములో పూర్తిగా ట్రాఫిక్ గంటల కొద్దీ నిలిచి పోతుంది ఈ పరిస్థితిని అదుపు చేసి ప్రయాణికులకు ఇబ్బంధీ లేకుండా చేయాలి అంటే ఇక్కడ నిత్యమూ ట్రాఫిక్ పోలీస్ ఉంటే తప్ప ట్రాఫిక్ కంట్రోల్ కాదు ప్రయాణికులు ఇబ్బందులు తొలగవు పోలీసు శాఖ స్పందించి ట్రాఫిక్ పోలీస్ ని ఏర్పాటు చేయాలనీ ఇక్కడి ప్రజలు ప్రయాణికులు కోరుతూన్నారు ఇది విశాఖ ఇతర ప్రాంతాల నుంచి నిత్యం టూరిస్ట్ లు అరకు అందాలను చూసేందుకు వాహనాలలో వస్తుంటారు సరైన ట్రాఫిక్ నియంత్రణ లేక పొతే టూరిస్ట్ ల రాక తగ్గిపోతుంది అలాగే ఇతర వాహన దారులు ఇబ్బంది పడతారు కనుక వెంటనే ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

మహిళలు అన్ని రంగాల్లోనా ముందంజలో ఉన్నారు

- బొబ్బిలి డి.ఎస్.పి భవ్య రెడ్డి

బాడంగి, మార్చి 13, మేజర్ న్యూస్:

నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయం, వ్యాపారం, కళారంగాలు తదితర అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉన్నారని బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి అన్నారు అంతేకాకుండా మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎక్కువ ప్రాధాన్తీస్తూ కుటుంబానికి సమాజానికి సహాయం గా ఉంటున్నారు ఉండాలని ఆమె అన్నారు గురువారం స్థానిక ఎత్తు బ్రిడ్జి సమీపం లో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నాబార్డ్ వారి సహకారంతో దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమం నాబార్డ్ డీడీఎం టీ నాగార్జున అధ్యక్షతన దీక్ష మహిళ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా డి.ఎస్.పి భవ్య రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ వారి కుటుంబంతో పాటు సమాజాన్ని అన్ని విధాల ముందుగా క్రమశిక్షణ తో కార్యక్రమాలు చేసిన ఎడల మహిళలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని ఆమె తెలిపారు సమాజంలో మగవారు,ఆడవాళ్ళు తగాదాలు లేకుండా సమతూనికంగా ఉండాలని ఆమె తెలిపారు నాబార్డ్ డి డి ఎం నాగార్జున మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందినప్పుడే దేశము కుటుంబము సమాజము బాగుపడుతుందని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రతి మహిళ చేపట్టినప్పుడే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. జట్టు ట్రస్ట్ సీఈఓ డి పారినాయుడు మాట్లాడుతూ మానవ జీవన విధానంలో కలిసి ఉంటేనే కుటుంబము అభివృద్ధి జరుగుతుందని అదేవిధంగా ప్రతి మహిళ ఆర్థికంగా సామాజికంగా సమాజంలో ముందుకు వచ్చి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉండాలని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ జీవన విధానంలో ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సూక్ష్మంగా వారి ఇంటి వద్దనే కూరగాయలు పండించుకోవాలని అలా అని పురుగుమందుల వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆమె తెలిపారు. ఆర్ట్స్ సీఈఓ సన్యాసిరావు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆలోచనలను వారి హక్కులను ముందుకు వచ్చి సమాజాన్ని కి ఉపయోగపడే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు టిడిపి పార్టీ రాష్ట్రఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ తేడా లేకుండా ఆడవారు సేవాభావంతో ఉండి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాబార్డ్ వారి సహకారంతో అందరి యొక్క సహాయ సహకారాలు తో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం మహిళలందరూ వచ్చి పలు సంస్కృతిగా కార్యక్రమాలు చేయడం కోలాటం మరియు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టడం ప్రాచీన సాంస్కృతికి మంచి ప్రాధాన్యతని శాంతి వివరించారు. దీక్ష కార్యక్రమాలు అన్నీ సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సేంద్రియ వ్యవసాయ విధానంలో రైతులు వ్యవసాయం చేస్తే ఆరోగ్యానికి మంచిదని ప్రకృతిని కూడా కాపాడే విధంగా ఉంటుందని ఆమె వివరించారు. రైతుల యొక్క జీవన విధానంలో మెరుగుపరిచే విధంగా నాబార్డ్ సహకారంతో ఎఫ్ పి ఓ లు నాలుగు నిర్వహించడం జరుగుతుందని వాటిలో మహిళా రైతులను తీసుకొని వారికి పలు విధాల సాంకేతిక సలహాలు వ్యవసాయ విధానంలో పంట మార్పిడిలు వారి పండించిన పంటలను తిరిగి తీసుకుని గ్రేడింగ్ చేసి మార్కెటింగ్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డి.ఎస్.పి భవ్య రెడ్డి ను దీక్ష మరియు నాబార్డ్ వారు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ ఐ జే తారకేశ్వరరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ జి. హరిత డాక్టర్ ప్రత్యూష బ్యాంక్ క్యాషీర్ ప్రజ్ఞ అక్షయ సీఈఓ లక్ష్మీ పద్మ పార్వతి పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు

త్వరిత గతిన రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం పనులు

చీపురుపల్లి మార్చి 13 మేజర్ న్యూస్ :



త్వరిత గతిన రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయని మే నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అవకాశం ఉందని బిజెపి చీపురుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు తెలిపారు. విజయనగరం నుండి పాలకొండ మార్గమధ్యంలో చీపురుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయనున్నారు తెలిపారు. ఆర్వోబి సమస్య పై స్పందించిన శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి ఆర్వోబి పనులపై వినతి పత్రం అందించినట్టు ఆయన తెలిపారు. అందుకు మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఆయన చొరవతో ఆర్వోబి పనులు ప్రారంభమై రెండు సంత్సరాలు పూర్తి అయిన బ్రిడ్జి నిర్మాణ వ్యయాన్ని సైతం పెంచి ప్రజలందరికి సౌకర్యం దృష్ట్యా రూ.16.91 కోట్లు మంజూరు చేశారన్నారు. అయినప్పటికి ఆర్వోబీ అందుబాటులోకి రావకపోవడంతో అనేక గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, బస్సులు, అంబులెన్సులు, రవాణా వంటి రంగాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవతో డి ఆర్ ఎం బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆరా తీసినట్లు తెలిపారు. త్వరతగతిన పనులు చేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొని రావాలని ఆయన కోరారు . దానికి స్పందించిన ఈస్ట్ కోస్ట్ రైల్వే శాఖ అధికారులు ఆర్వోబి ఘట్టర్ పనులు పూర్తి చేసామని, దానికి సంబంధించి లక్నో ఆర్ డి ఎస్ ఓ సంస్థ వారి ఇన్స్పెక్షన్ పూర్తి చేశారని, ఆర్వోబి మే నెలాఖరుకు పూర్తి చేయగలమని రైల్వే శాఖ అధికారులు అధికారికంగా వెల్లడించి లేఖ ఇచ్చినట్లు మన్నెపురి శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి, చీపురుపల్లి నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తు నట్లు ఆయన తెలిపారు.

కుట్టుమిషన్ శిక్షణకు మహిళలనుంచి దరఖాస్తుల ఆహ్వానం

లక్కవరపుకోట మార్చి13, మేజర్ న్యూస్:

జిల్లా లోని వివిధ సామజిక వర్గాలకు చెందిన బి సి కాపు తెల్లగా బ్రహ్మీన కమ్మ రెడ్డి ఆర్య వైశ్య క్షత్రీయ కార్పొరేషన్లకు చెందిన మహిళలకు కుట్టుమిసన్ లో బి సి కార్పొరేషన్ విజయనగరం ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చి కుట్టు మిస్సన్ కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని దీనికి ఈ నెల 7 నుంచి దరఖాస్తులు ఆన్ లైన్ లో స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు ఈ శిక్షణ 45 రోజులు 60 రోజులు 90 రోజులు గా విభజించారని రోజుకి 8 గంటలు రోజుకి 6 గంటలు రోజుకి 4 గంటలు శిక్షణ సమయాలను లబ్ధిదారులు ఎంచుకోవాలన్నారు 18 నుంచి 50 ఏళ్ళు వయసు కలిగి తెల్ల రేషన్ కార్డు ఆదయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ ఆధార్ కార్డు లు కలిగిన మహిళలు %ఎఇఇ. ఖజూశీఎఎఎం.ఖజూఎటంం.అఅ% వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు శిక్షణ సమయం లో ఉచిత భోజన వసతి సదుపాయం కల్పిస్తారని అన్నారు

మాదక ద్రవ్యాల పట్ల అవగాహనకు జిల్లా పోలీసులు చేపట్టిన "సంకల్పం"కు ప్రతిష్ఠాత్మకమైన స్కాచ్ అవార్డు

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

విజయనగరం క్రైమ్, మార్చి 13, మేజర్ న్యూస్:

మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసులు చేపట్టిన"సంకల్పం" కార్యక్రమంకు ప్రతిష్టాత్మకమైన స్కాచ్ అవార్డు లభించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 13న తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలను 'సంకల్పం' కార్యక్రమం ఇస్తున్న ఫలితాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి 'స్కాచ్' అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పోలీసులు డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారన్నారు. చివరకు విజయనగరం జిల్లా పోలీసుశాఖ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమాలతో సంతృప్తి చెంది, ప్రతిష్టాత్మకమైన స్కార్ అవార్డుకు ఎంపికచేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లాపోలీసుశాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన యువతలో మార్పు తీసుకొని వచ్చి, వారిని తిరిగి సన్మార్గంలో నడపాలనే ఉద్దేశ్యంతో, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, అవగాహన కల్పించి, చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసి, తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు ప్రత్యేకంగా "సంకల్పం" కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మాదక ద్రవ్యాల అలవాటుతో విద్యార్థుల భవిష్యత్తు ఏవిధంగా నాశనం అవుతున్నది విద్యార్థులకు వివరించి, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరం చేయడం, మాదక ద్రవ్యాల అలవాటు ప్రారంభంలో ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి కౌన్సిలింగు నిర్వహించి, డీ అడిక్షన్ సెంటర్లకు పంపి, చికిత్స అందించి, తిరిగి వారిని సన్మార్గంలో నడిపేందుకు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఇంటర్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం.!

-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్

లక్కవరపుకోట మార్చి13 మేజర్ న్యూస్).

ఎల్ కోట మండల కేంద్రం లో గల ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఇసి గ్రూపులలో ఉచిత విద్య ప్రవేశం పొందగోరు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోధన ఇంగ్లీష్ మాధ్యమంలో మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ ప్రవేశం పొందగోరు విద్యార్థులు జిల్లా లో గుర్తింపు పొందిన ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల నుంచి 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే అర్హులు అన్నారు. అర్హత గలిగిన విద్యార్థులు %ష్ట్రజూం://ఖజూఎం.ఖజూఎటంం.అఅ% మరియు %ష్ట్రజూం.//ఎంవ.ఖజూ.స్త్రజీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేయుగోరు విద్యార్థులు ఒ సి, బిసి, ఈ డబ్లూ యస్ విద్యార్థులు అయితే 200 రూపాయులు, యస్ సి, యస్ టి వారు 150 రూపాయులును ప్రవేశ రుసుం గా చెల్లించాలని అన్నారు. 17-3-2025 నుండి 22-5-2025 వరకూ నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డు లను ఉపయోగించి గేట్ వే ద్యారా ప్రవేశ రుసుం ను చెల్లించిన తరవాత వారికి ఒక జనరల్ నంబర్ కేటాయించబడుతుందని , ఆ నంబర్ ద్యారా పైన పేర్కొన్న వెబ్ సైట్ తో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రవేశాలు మెరిట్ జాబితా ఆధారంగా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. సలహాలు పొందగోరే వారు మండల, జిల్లా విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని ప్రిన్సి పాల్ సూచించారు.

ఆ విద్యార్థులు ఆ పాఠశాలకే ఆదర్శం.!

-ఇన్స్పైర్ పోటీలలో చినబంటుపల్లి విద్యార్థుల ప్రతిభ.!-

ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు స్ఫూర్తితో.!

మెరకముడిదాం మార్చి 13 మేజర్ న్యూస్.

మండలంలో చినబంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలు కు ఒక ప్రత్యేకత ఉంది. విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు సహచర ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ విద్యార్థులతో ఏదో ఒక కార్యక్రమం పెట్టి వారి లో ఉన్న మేధాశక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తూనే ఉంటారు. ప్రభుత్వపరంగా నైనా, ప్రైవేటుపరంగానైనా విద్యార్థులకు అవసరమయ్యే ఏ కార్యక్రమం నైనా నిర్వహించి విద్యార్థి, విద్యార్థులకు పోటీలు నిర్వహించి చైతన్యవంతులను చేయుటకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు. ఇందులో భాగంగానే భారతీయ విజ్ఞాన సాంకేతిక మండలి ప్రతి సంవత్సరము నిర్వహించు ఇన్స్పైర్ కాంపిటీషన్ 24 -25 సంవత్సరంనకు గాను నిర్వహించిన పోటీలలో చినబంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిపని కనబరిచారు. ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లోచర్ల. ధనలక్ష్మి, దాసరి ఝాన్సీలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులను రాంబాబు అభినందించారు. భారతీయ విజ్ఞాన మండలి నుంచి ప్రాజెక్ట్ డెవలప్మెంట్ కొరకు కో విద్యార్థికి పదివేల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి.రాంబాబు అభినందనలు తెలిపారు.

పాత రేగ లోముమ్మరంగా పారిశుధ్య పనులు

రామభద్రపురం మేజర్ న్యూస్న్యూస్

మండలంలో పాతరేగగ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు సర్పంచ్ ప్రతినిధి గొట్టాపుపైడిపునాయుడు పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు ప్రతి కాలువ చెత్త తీయించి బీచింగు కొట్టారు గ్రామ సచివాలయం దగ్గర పచ్చదనం పరిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

-టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి

నెల్లిమర్ల, మార్చి 13, మేజర్ న్యూస్:

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని కొండపేటలో ఉన్న గ్రామదేవత శ్రీ పూడమ్మతల్లి ఆలయ ఆరవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, హోమాలు జరిపించారు. కార్యక్రమంలో పాల్గొన్న సువ్వాడ వనజాక్షి, టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి తదితరులకు అర్చకులు కామేశ్వర శర్మ ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వనజాక్షి ప్రారంభించారు. కార్యక్రమంలో మజ్జి రాంబాబు, ఆల్తి తేజ, ముడిమంచి లక్ష్మణరావు, బైరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

పాత కక్ష తో వ్యక్తి పై దాడి కేసునమోదు చేసిన పోలీసులు

లక్కవరపుకోట మార్చి 13 మేజర్ న్యూస్:

మండలము లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ నెయ్యిల వీధికి చెందిన జనా శ్రీను అనే వ్యక్తి పై ఇదే వీధికి చెందిన బెహరా అప్పలరాజు మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనం పై వెళ్తున్న శ్రీను పై కర్రతో దాడి చేయడం తో తలకి వెన్నుకు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే స్పందించిన భార్య కుటుంబసభ్యులు ఎల్ కోట పీ ఎచ్ సి కి అటునుంచి ఎస్ కోట సి ఎచ్ సి కి తీసుకు వెళ్లగా మెరుగైన చికిత్స కోసం మహారాజ హాస్పిటల్ విజయనగరము కి తరలించగా అక్కడ జనా శ్రీను చికిత్స పొందుతున్నాడు ఈ దాడి పై బాధితుడు పిర్యాదు ఇవ్వగా ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

ఐ టి ఐ ధ్రువపత్రాల పరిశీలన

చీపురుపల్లి మార్చి 13 మేజర్ న్యూస్:

విద్యుత్ శాఖలో నియామకాలు పొందిన షిఫ్ట్ ఆపరేటర్ ల ఐ టి ఐ ధ్రువపత్రాల పరిశీలన జిల్లాలో విద్యుత్ విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతోంది. అందులో భాగంగా గురువారం స్థానిక విష్ణు ఐ టి ఐ సంస్థ అందజేసిన ధ్రువపత్రాలను విజిలెన్స్ అధికారులు ఆ సంస్థ కార్యాలయంలో పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2019 నుంచి 2024 వరకు విద్యుత్ శాఖలో జరిగిన షిఫ్ట్ ఆపరేటర్ ల నియామకాల పై ప్రభుత్వం విజిలెన్స్ నివేదిక కోరిన నేపథ్యంలో జిల్లాలో జరిగిన నియామకాలపై ధ్రువపత్రాల పరిశీలన సాగుతోంది.

విద్యార్థులు ఉపాధ్యాయుల మాటలు వినడం లేదని గుంజీళ్ళ తీసి నిరసన తెలిపిన ప్రధానోపాధ్యాయులు రమణ:

- సకాలంలో స్పందించిన విద్యాశాఖ మంత్రి లోకేష్, ఎంపి కలిశెట్టి:

బొబ్బిలి మార్చి 13: మేజర్ న్యూస్:

బొబ్బిలి మండలం పెంట జడ్పీ హై స్కూల్ లొ జరిగిన సంఘటన కోసం ప్రధానోపాధ్యాయులు చింత రమణ తో ఎంపి కలిశెట్టి మాట్లాడారు. ఈ మేరకు బొబ్బిలి మండలం పెంట జడ్పీ హై స్కూల్ లో ఇటీవల జరిగిన ఒక వినూత్న సంఘటన ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చింతా రమణ పిల్లల విద్యా పురోగతి అంతంత మాత్రం గా ఉందని చెప్పి, మాట వినడం లేదని విద్యార్థులని దండించకుండా ప్రధానోపాధ్యాయుడు చింత రమణ గుంజీలు తీసిన తీరు అందర్నీ ఆశ్చర్యపరిచింది. పిల్లలు పురోగతి విద్యాభ్యాసం విషయంలో తల్లిదండ్రులు చొరవ చూపాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ దృష్టికి వెళ్లడం జరిగింది. మాస్టారు విద్యార్థులను దండించకుండా స్వీయ క్రమశిక్షణ చర్య ఆలోచన బాగుందని అభినందనలు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు స్వయంగా చింతా రమణ మాస్టర్ తొ ఫోన్లో మాట్లాడి, విద్యా శాఖ మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేశారు అని చెబుతూ స్కూల్ అభివృద్ధి కోసం అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులతోమాట్లాడి, సమాజానికి ఉపయోగపడే మాటలను పిల్లలకి అర్థమయ్యే విధంగా చెప్పడం అభినందనీయం. తోటి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఆదర్శవంతమని విజయనగరం పార్లమెంట్ సభ్యులు, ఐటీ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు.

ఫిష్ సీడ్ ఫామ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

-గిజబ సమీపంలోని ఎడమ కాలువ సమీపంలో స్థలం గుర్తింపు -

జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య వెల్లడి -ఎంపీటీసీ సింహాచలం నాయుడు,ఏ ఈ కిషోర్ కుమార్, వి ఆర్ఓ రవికుమార్

గరుగుబిల్లి,మార్చి13,మేజర్ న్యూస్:

తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని గిజబ గ్రామ సమీపంలో ని ప్రభుత్వ స్థలంలో ఫిష్ సీడ్ ఫామ్ ను ఏర్పాటు చేసేందుకు గురువారం మత్స్యశాఖ అధికారులతో పాటు, తోటపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధి కారులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య మాట్లాడుతూ గిజబ గ్రామ సమీపంలో తోటపల్లి ప్రాజె క్టుకు సంబంధించిన ఖాళీ స్థలంలో ఫిష్ సీడ్ ఫామ్ ను ఏర్పాటు చేసేందుకు స్థలము పరిశీలించడం జరి గిందన్నారు. ఈపరిశీలనలో ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, తోటపల్లి ప్రాజెక్టు ఏ ఈ కిషోర్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి తాతా రవి కుమార్, సర్వేయర్ ఎస్ అప్పల స్వామి, జిల్లా మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మణరావు, మత్స్యశాఖ సహాయకులు పొందూరు ప్రదీప్ కుమార్, నందివాడ శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు.

సీతానగరం మార్చ్ 13 మేజర్ న్యూస్.

మండలంలో గురువారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు తగిలాయి. ఎస్ఐ ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం పార్వతి పోరాటానికి చెందిన పాలంక సత్య స్వరూప్ తన భార్య అయిన జ్యోతితో కలిసి ద్విచక్ర వాహనంపై విశాఖపట్నం వెళుతుండగా మరిపి వలస జంక్షన్ వద్దకి వచ్చేసరికి బొబ్బిలి నుండి పార్వతిపురం వెళుతున్న కారు ఢీకొనడంతో భార్య భర్తలు ఇద్దరికీ తీవ్ర గాయాలు తగిలాయి స్థానికుల సహాయంతో పార్వతీపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించినట్లు అలాగే ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

సోంపేట కంచిలి రైల్వే స్టేషన్ లో ఇండికేషన్ బోర్డు

కంచిలి మార్చి 13(మేజర్ న్యూస్)

సోంపేట రైల్వేస్టేషన్ లోగడిచిన కొన్ని రోజుల క్రితం డిజిటల్ కోచ్ ఇండికేషన్ బోర్డ్ వర్క్ ప్రారంభమై, కొన్ని కారణాలు చేత ఆగిపోయింది. ఆ విషయంపై పలుమార్లు పై అధికారులకు సంప్రదించగా , ఈనెల 16వ తారీఖున ప్రారంభం చేసి ఈనెల చివరికల్లా వర్క్ కంప్లీట్ చేసి ప్రయాణికులకు డిజిటల్ కోచ్ ఇండికేషన్ బోర్డ్ సర్వీసులు, అందుబాటులోకి తెచ్చే విధంగా త్వర తగ్గిన పూర్తి చేస్తామని పై అధికారుల నుంచి సమాచారం అందింది. ఈ విషయాన్ని సోంపేట రైల్వేస్టేషన్ యుజర్ కమిటి సభ్యులు పూనా రవి ,సాహుకారి తిరుపతి రావు తదితరులు తెలిజేసారు.

ఘనంగా మొల్ల జయంతి వేడుకలు

శ్రీకాకుళం, మార్చి 13, మేజర్ న్యూస్:

తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనురాధ, డీఎస్ఓ, సంఘ నాయకులు, పెద్దలు ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో కవయిత్రి మొల్ల ప్రత్యేకతని కొనియాడారు. రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగుభాషలో రచించడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వీర స్వామి, ఎర్రన్న, స్వామి, మల్లేసు, సూర్యనారాయణ, గణపతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జీవన శైలి మార్పుచేసుకోవాలి -ప్రపంచ కిడ్నీ దినోత్సవ

ర్యాలీని ప్రారంభించిన -జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్

శ్రీకాకుళం,మార్చి,13, మేజర్ న్యూస్:

కిడ్నీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా జిజిహెచ్ వద్ద జెండా ఊపి ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే జిల్లాలో డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మరో 5 డయాలసిస్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు వివరించారు. పలాసలో కిడ్నీ పరిశోధనా కేంద్రం ఉన్నట్లు చెప్పారు. కిడ్నీ వ్యాధిని త్వరగా గుర్తించేందుకు హార్వర్డ్, నార్త్ కెరోలీనా, కొలంబియా సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజి, ఐఏఎస్సీ బెంగుళూరు యూనివర్సిటీలతో వారందరితో కలిపి పరిశోధనలు చేసే ఆలోచనతో ఉన్నట్లు వివరించారు. మన జీవన విధానంలో మార్పురావాలన్నారు. ఉప్పు తక్కువగా వాడడం, రోజూ తాగునీరు తగు మోతాదులో తీసుకొని, ప్రతీ రోజు వ్యాయామం చేయాలని చెప్పారు. కిడ్నీ సమస్యను గుర్తించేందుకు ప్రతీ సంవత్సరం కిడ్నీ పరీక్షలు చేయిస్తే మొదటి దశలోనే గుర్తిస్తే డాక్టర్లు సులువుగా వైద్యం చేస్తారని వివరించారు. జిల్లాలో కిడ్నీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మానవుల అవయవాలలో కిడ్నీ ముఖ్యమైనదని తెలిపారు. జిజిహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి రెండవ వారంలో కిడ్నీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. ఆల్కహాల్, పొగత్రాగడం ఆపారవలని, జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచం మొత్తం మీద కిడ్నీ వ్యాధికి గల కారణం షుగర్, హైపర్ టెన్షన్ లనేనన్నారు. 60 శాతం కిడ్నీ వ్యాధి హైపర్ టెన్షన్, షుగర్ లే కారణమన్నారు. ఇవి కంట్రోల్ లో ఉంటే 60 శాతం కిడ్నీ వ్యాధిని ఆపవచ్చని తెలిపారు. స్పెయిన్ కిల్లర్స్, ఏంటీబయాటిక్స్ ఎక్కువగా వాడటం వలన కిడ్నీ వ్యాధి వస్తుందన్నారు. ఉద్యానవనం ప్రాంతంలో వచ్చే కిడ్నీ వ్యాదులకు కారణం హైపర్ టెన్షన్, షుగర్ లు కాదని దానికి వేరే కారణాలు ఉన్నట్లు పరిశోధనలో తేలినట్లు వివరించారు. ఈ ప్రాంతంలో వచ్చే కిడ్నీ వ్యాధి లక్షణాలు కనబడవని, కాలు వాపులు, అలసట, తదితరమైన లక్షణాలు ఉండవన్నారు. అనుమానం వచ్చి పరీక్షలు చేస్తే క్రియాటిన్ 3 లేదా 4 ఉంటుందని చెప్పారు. డిసిహెచ్ డాక్టర్ కళ్యాణ్ బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీలా లు మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 106 వరకు డయాలసిస్ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 12 రకాల మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 580 మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలమురళీకృష్ణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీలా, జిజిహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శరత్ జ్యోత్స్న, అన్ని విభాగాల వైద్యులు, మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.

హాల్ టికెట్ల పేరుతో విద్యార్థులను వేధిస్తే చర్యలకు సిద్ధం

-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

శ్రీకాకుళం, మార్చి 13, మేజర్ న్యూస్:

ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్ల జారీలో ఫీజులు పెండింగ్ లో ఉన్నాయన్న నెపంతో జిల్లాలో పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లలో స్కూల్ ప్రిన్సిపాల్ సంతకాలు, స్టాంపులు ఉండాల్సిందేనన్న నిబంధనలు పెట్టి విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు ఫిర్యాదులు అందడంపై సీరియస్ గా తీసుకుంటున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు, గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యాలు ఫీజులుపై ఈ సమయంలో ఒత్తిడిని పెంచడం సమంజసం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సూచనలు జరీచేసిందని గుర్తు చేశారు, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో హాల్ టికెట్ల జారీ ప్రక్రియ మొదలు పెట్టిందని గుర్తు చెప్పారు. ఈ హాల్ టికెట్లతో నేరుగా జిల్లాలోని విద్యార్థులు నిరభ్యంతరంగా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు వ్రాయవచ్చని అన్నారు,ఈ విషయంలో వారి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని సూచించారు,అలాగే ప్రభుత్వం ఆన్లైన్ హాల్ టికెట్ల జారీపై తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు వివిధ రూపాల్లో అవగాహనా కార్యక్రమాలు, ప్రచార, ప్రసార సాధనాలు ద్వారా విస్తృత పరచాలని ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు,ఇంకా ఈ హాల్ టికెట్ల జారీ పేరుతో యాజమాన్యాలు గందరగోళ పరిస్థితులు సృష్టిస్తే తమ కమిషన్ చట్ట ప్రకార చర్యలతో పాటు ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి,ఆయా జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులకు వివిధ సిఫారసులు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీతారాం చెప్పారు,సమస్యలుంటే %ఖుజూంఎజూఎతీ2018ఏస్రమ్ఖుఱశ్రీ.ఎశీఏ% ఫిర్యాదులు చేయవచ్చని సీతారాం చెప్పారు.

టెన్త్ క్లాస్ విద్యార్థులకు అట్టలు పెన్నులు పంపిణీ.

పాయకరావుపేట మార్చి 13 మేజర్ న్యూస్.

మండలంలోని ఎస్.నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 122 మంది విద్యార్థులకు అట్టలు పెన్నులు పెన్సిల్లు బత్తిన గోవింద్,గంగిరెడ్డి నాని,మహారాజ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాయకరావుపేట ఎస్.ఐ పురుషోత్తం పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన పదో తరగతి వీడ్కోలు రోజు

కశి%శీ%కోట మార్చి 13 మేజర్ న్యూస్

ఉత్సాహంగా ఉల్లాసంగా 10 వ తరగతి వీడ్కోలు కార్యక్రమం గురువారం కశింకోట మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జివి.రమణ మాట్లాడుతూ విద్యార్థులకు వంద శాతం 10 వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత పొందాలని ఆకాక్షించారు. విద్యార్థులు 10 వ తరగతి తర్వాత విద్యలోనే కొనసాగి ఉన్నత స్థానాల్లో ఎదగాలని కోరారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టిలు తీసుకురావాలని అనంతరం విద్యార్థులు నృత్యాలతో అలరించలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. జేసుదాస్, ఎస్. రమేష్, ఏ. సరోజిని , ఈ. వెంకటలక్ష్మి , ఎం. రామునాయుడు, పుష్పలత , ఎన్. నాగేశ్వరావు , ఏ.ప్రసాద్, జి. రత్నకుమార్ , జి.కృష్ణమూర్తి , ఎన్.సత్యారావు, ఏ.కృష్ణవేణి, ఎం.అప్పారావు, జోగి నాయుడు పాల్గొన్నారు.

మూత్రపిండాల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి

- జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్- కిడ్నీల ఆరోగ్యంపై ఆర్కే బీచ్‌లో సైకత శిల్పంతో అవగాహన- సైకత శిల్పాన్ని సందర్శించిన ఆరోగ్య అభిలాషులు, పర్యాటకులు

విశాఖపట్నం, మార్చి 13, 2025:

మూత్రపిండాల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐబీఎన్) ఆధ్వర్యంలో నగరంలోని ఆర్కే బీచ్లో కిడ్నీల ఆరోగ్యంపై చెన్నై సైకత కళాకారుడు గజేంద్రన్ రూపొందించిన కిడ్నీ సైకత శిల్పాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహంలో రక్తాన్ని శుభ్ర పరిచే కిడ్నీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మన దేహంలో వ్యర్థాలను శుద్ధి చేసే అతి ముఖ్యమైన విధిని కిడ్నీలు నిర్వహిస్తాయని చెప్పారు. అతి ముఖ్యమైన కిడ్నీలను అత్యంత ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. దీనికోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలన్నారు. మన శరీరం బయట కనిపించే అవయవాలు ఎలా ఉన్నాయో? మన కంటికి కనిపిస్తాయన్నారు. కానీ మన శరీరం లోపల ఉండే అవయవాలు ఎలా ఉన్నాయో? మనకు తెలియదన్నారు. అందుకే మన శరీరంలోని అంతర్గత అవయవాల పని తీరు పట్ల జాగ్రత్త వహించాలన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో అవసరమైన వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ పన్ను ఉన్నప్పుడు దాని విలువ తెలియదని, అది ఊడిపోయాక మాత్రమే దాని విలువ తెలుస్తుందన్న సామెత తన స్వరాష్ట్రమైన పశ్చిమ బెంగాల్లో ఉందన్నారు. ఇదే విధంగా కిడ్నీలు బాగా పని చేసినన్ని రోజులు ఆరోగ్యం బాగానే ఉంటుందన్నారు. అవి చెడిపోతేనే వాటి విలువ తెలుస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కిడ్నీల ఆరోగ్యం కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ లను అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ డాక్టర్ అమిత్ సాప్లే మాట్లాడుతూ 'మీ కిడ్నీలు బాగున్నాయా? త్వరగా గుర్తించండి, కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి' అనేది ఈ సంవత్సరం ప్రపంచ కిడ్నీ డే థీమ్ అన్నారు. సీరం క్రియాటినైన్, అల్బ్రా సౌండ్ టెస్ట్, యూరిన్ ఎగ్జామినేషన్ తదితర సాధారణ పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం తీసుకోవాలన్నారు. కిడ్నీల ఆరోగ్యంపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించి, తగిన చర్యలు తీసుకునేలా ప్రజలలో స్ఫూర్తిని నింపడంలో భాగంగా ఇది ఒక సృజనాత్మక ప్రయత్నం అన్నారు. ఈ సైకత శిల్పం ప్రజలకు స్ఫూర్తినిచ్చి, వారు కిడ్నీ ఆరోగ్యం గురించి మరింత తెలుసుకోవడానికి, అవసరంలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామన్నారు. ఆకట్టుకున్న సైకత శిల్పం ప్రపంచ కిడ్నీ డేను పురస్కరించుకొని చెన్నైకి చెందిన కళాకారుడు గజేంద్రన్ రంగు రంగుల సైకత శిల్పం రూపొందించారు. కిడ్నీల పనితీరు, వాటిని పరీక్షించుకోవాల్సిన అవసరం, కిడ్నీ అనారోగ్య నివారణపై ప్రధానంగా చెప్పారు. దీన్ని స్థానికులతో పాటు పలువురు పర్యాటకులు కూడా ఆసక్తిగా చూశారు. ఆరోగ్య అభిలాషులు ఈ సైకత శిల్పాన్ని సందర్శించారు. ఈ సృజనాత్మక కళ ద్వారా కిడ్నీ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ పీ శ్రీధర్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ ఉదయ్ దీపక్ గజారే, డాక్టర్ వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో సిపిఎం ఆందోళనలు.

డుంబ్రిగుడ, మార్చి 13 మేజర్ న్యూస్:-

సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గురువారం మండలంలోని కొర్రాయి రోడ్డు గత్తర జిల్లెడ గడ్డ వద్ద అసంపూర్తిగా ఉన్న వంతెన పూర్తిగా నిర్మించాలని కోరుతూ సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు ఆధ్వర్యంలో పంచాయతీ గిరిజనులు ఆందోళన చేపట్టారు. గసభ పంచాయతీ కూడ గ్రామంలో సందర్శించి ఆ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జన్మాన్ గృహాలకు రూ 10లక్షలు మంజూరు చేయాలని ఆపార్టీ మండల నాయకుడు పి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.సత్యనారాయణ, నాయకులు, పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

గ్లూకోమా,ను నివారిద్దాం కంటిచూపు కాపాడుకుందాం.

కే కోటపాడు మార్చి 13(మేజర్ న్యూస్) :

గ్లూకోమా వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి తనిఖీ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కంటి చూపుపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధి ఉన్నవారు కంటిచూపు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్లూకోమా వ్యాధి తీవ్రతతో కంటిచూపు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్వీ పద్మావతి ఉపాధ్యాయులు కొరతం ఈశ్వరరావు మండల మురళీకృష్ణ సంఘమిత్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బొంతు మంగపతిరావు ఫీల్డ్ వర్కర్ సంతోషి పాల్గొన్నారు.

అయ్యన్న విద్యాసంస్థల్లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు.

కె.కోటపాడు,మార్చి13 (మేజర్ న్యూస్)

ముందస్తు హోలీ సంబరాలు అయ్యన్న విద్యాసంస్థలలో గురువారం అంబరాన్ని అంటాయి. ముఖ్యంగా చిన్నారుల సందడితో విద్యాసంస్థల ప్రాంగణం పండగ వాతావరణంలో కళకళలాడింది. రంగు,రంగుల వేడుక హోలీ సందర్భంగా చిన్నారులు తమ చిట్టిచిట్టి చేతులకు పలు వర్ణాలను పూసుకొని కేరింతల కొడుతూ వేడుకలో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. హ్యాపీ హోలీ అంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర్ల ఆధ్వర్యంలో ఘనంగా కవిత్రి మోల్లమాంబ జయంతి.

-కృష్ణ దేవి పేట చిడిగుమ్మ లో గ్రామాల్లో కవిత్రి మల్లమాంబ వేడుకలు

గొలుగొండ మార్చి 13 మేజర్ న్యూస్

గొలుగొండమండలంలో కృష్ణ దేవి పేట, చీడిగుమ్మల గ్రామాల్లో శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవిత్రి మల్లమాంబ 585 వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు అంకా బత్తుల మాణిక్యం కార్యదర్శి కాజులూరి గోవింద మాట్లాడుతూ. రామాయణాన్ని కేవలం ఐదు రోజుల్లోనే తెలుగులో అనువదించిన తొలి మహిళా కవిత్రి మెల్లమాంబ అని కొనియాడారు. మెల్లమాంబ శాలివాహన కుటుంబం కావడం ఆనంద నియమని అన్నారు. ఈమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు కూళ్ళ లక్ష్మణ్ ,అంబటి సూరిబాబు. తంగేటి బుచ్చిరాజు. తంగేటి అప్పల నరసయ్య. తంగేటి మల్లేశు. అంబటి కోటేశ్వరరావు. అంబటి పోతురాజు. ఎస్ సతీష్ దేవరపు ప్రసాద్, దేవారపు రామేశ్వరరావు, త్రిమూర్తులు, వరహాల రాజు, సాంబమూర్తి, బుజ్జి, రాజు తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా హోలీ పండుగ జరుపుకోవాలి.

-జిల్లా ప్రజలకు హోలీ పండుగ శు భాకాంక్షలు.-జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి.

శ్రీకాకుళం మార్చి 13, మేజర్ న్యూస్:

హోలీ పండుగ సంధర్భంగా జిల్లా ప్రజలు రంగులు హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలి అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ సందర్భంగా ప్రజలు ఎటువంటి గొడవలు అల్లర్లు సమస్యలు జోలికి వెళ్లకుండా ఈ వేడుకలు జరుపుకోవాలని.బహిరంగ ప్రదేశాలులో అసభ్యకరంగా ప్రవర్తించరాదని,ఆకతాయి చర్యలకు పాల్పడరాదని పేర్కొన్నారు.హోలీ పండుగ సందర్భంగా కలుషితమైన, ప్రమాదకరమైన రంగులు వినియోగించవద్దని పర్యావరణ హితమైన రంగులు మాత్రమే వాడాలని ఎస్పీ సూచించారు. మత సామరస్యాన్ని పాటిస్తూ సోదరభావంతో పండుగ జరుపుకోవాలన్నారు. ద్విచక్ర వాహన దారులు సైలెన్సర్ లను తొలగిస్తూ అతివేగం, అధిక శబ్దంతో వాహనాలు నడిపిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు ప్రవర్తనపై జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

జిల్లా పరిషత్ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థినులకు పరీక్ష కిట్స్ పంపిణీ

తగరపువలస, మార్చి 13, మేజర్ న్యూస్ :

స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థునులకు కట్టమూరు ఆనంద్ సేవా ట్రస్ట్ పరంగా కట్టమూరి ఏడుకొండలు, సరస్వతి దంపతులు గురువారం విద్యార్థునులను పరీక్షకు దీవిస్తూ పరీక్ష కిట్స్ పంపిణీ చేశారు. పాఠశాల హెచ్.ఎం. రోజామణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 55 మంది విద్యార్థునులకు పరీక్ష కిట్స్, బిస్కెట్స్ అందించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ పరీక్ష సమయం విలువైనదని ఏకాగ్రతతో వ్యవహరించాలని చేప్పారు. నూరు శాతం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. వి. లక్ష్మి రామ లక్ష్మి, సి.హెచ్. రాణి, భాగ్యవతి, భీమా బాయి, కె. సావిత్రి, పి. డి. సత్యవతి పాల్గొన్నారు.

మండల కేంద్రం కే కోటపాడు లో కల్యాణ మండపానికి స్థల పరిశీలన.

-ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి.

కె కోటపాడు, మార్చి 13 (మేజర్ న్యూస్)

విశాఖ మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) నిధులతో మండల కేంద్రం కె. కోటపాడులో కల్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. గురువారం మండల కేంద్రం కె. కోటపాడులో మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహ మూర్తి అభ్యర్థన మేరకు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చొరవతో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణయ్ గోపాల్, ఏఈఈ మాడుగుల అడిషనల్ కమీషనర్ రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఉన్నతాధికారులతో మండల కేంద్రంలో స్థల పరిశీలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కలలా మిగిలిన ఈ ప్రాంతంలో కళ్యాణ మండపాన్ని నిర్మించి, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కళ్యాణ మండపం అందుబాటులోకి తేవాలన్నదే తన సంకల్పమన్నారు. స్థల పరిశీలన జరిగిందని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపించి, త్వరితగతిన కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈయనతోపాటు, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోలో ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిపై అవగాహన

ఆరిలోవ, మార్చి 13, మేజర్ న్యూస్

ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో గురువారం వరల్డ్ కిడ్నీడే ని పురస్కరించుకొని కిడ్నీల పరిరక్షణపై అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సులో సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్. అనిల్ కుమార్ పాత్రో మాట్లాడుతూ ప్రారంభ దశలో కిడ్నీ వ్యాధిని గుర్తిస్తే సత్వర వైద్యం ద్వారా రోగం నుండి బయటపడవచ్చు అన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్. సత్య వంశీధర్ మాట్లాడుతూ క్రియాటినిన్ మరియు మూత్ర పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు అన్నారు. శరీర భాగములలో విరామం లేకుండా 24 గంటలు పని చేసే శరీర అవయవాలలో గుండెతో పాటు కిడ్నీ కూడా ఒకటి అన్నారు. కనీసం ఏడాదికి ఒక్కసారి అయినా తప్పనిసరిగా కిడ్నీకి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మూత్రంలో రక్తం, ప్రోటీన్లు పోతున్నట్లయితే కిడ్నీకి సంబంధించిన వ్యాధిగా అనుమానించవచ్చు అన్నారు. సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్. సి. హెచ్ నాయుడు మాట్లాడుతూ అధికంగా మాంసాహారం, మద్యపానం తీసుకోవడం, జంక్ ఫుడ్స్ తినడం వలన కిడ్నీపై ఒత్తిడి పెరిగి ఈ వ్యాధి రావడానికి అవకాశాలు ఉన్నాయి అన్నారు. కిడ్నీ పూర్తిగా పాడైపోతే దాని స్థానంలో రక్తసంబంధీకుల నుండి కానీ, జీవన్దాన్ బ్యాంకు ద్వారా కానీ సమకూరిన కిడ్నీని శస్త్ర చికిత్స ద్వారా మార్పిడి చేయొచ్చు అన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జె. రామచంద్ర , మెడికల్ సూపరింటెండెంట్ వేదుళ్ళ బాలకృష్ణ, మార్కెటింగ్ డిజిఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

మహిళలు భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం.

-ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరు.-జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం మార్చి 13, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికలు భద్రత కొరకు శక్తి యాప్ (%ూాూాఖు× ూజూజూ%) ను ప్రవేశపెట్టింది.ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు,అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని కావున శ్రీకాకుళం జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ,గృహిణిలు విద్యార్థినిలు,బాలికలు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ నకు డయల్ 112 నెంబరుకు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ముందుగా ఫోన్లో ఉన్న గూగుల్ ప్లే స్టోర్ (%+శీశీస్త్రశ్రీవ ౙశ్రీఎ ౙశీతీవ%) ద్వారా "%ూాూాఖు×ూాజూజూ%" ను డౌన్లోడ్ చేసుకోవాలి.మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలి ఓటిపి తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి.అత్యవసర పరిచయాలను (%ఙఎవతీస్త్రవఅఎఎ జశీఱ్ఱుఖ్ఖి) ఎవటశీతీవష్ట్రుఅ౽% జోడించాలి.ఏదైనా ప్రమాదం జరిగితే, యాప్ ఓపెన్ చేసి %ూఊ% బటన్ ను నొక్కితే,మీ యొక్క స్థానాన్ని (%ూశీఖ్ఖఅశీఅ%) గుర్తించి పోలీసులు తక్షణమే స్పందిస్తారు. నైట్ షెల్టర్లు వివరాలు అందుబాటులో ఉంటాయి, జిల్లా కేంద్రంగా రిమ్స్ హాస్పిటల్, ఒన్ స్టాప్ సెంటర్, వద్ద అందుబాటులో ఉంది.శక్తి యాప్ యొక్క ముఖ్య ప్రయోజనాలు:మహిళలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు,ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వవచ్చు.ఒక క్లిక్ %ూఊ% అలర్ట్ – ఒక్క కీ నొక్కితే పోలీసులకు, కుటుంబసభ్యులకు, లేదా స్నేహితులకు అప్రమత్తమైన సందేశం వెళ్ళిపోతుంది.అత్యవసర పరిస్థితుల్లో, పోలీస్ కంట్రోల్ రూమ్ మహిళ ఉన్న ప్రదేశాన్ని తక్షణమే గుర్తించి సహాయం అందించగలదు. వేధింపు, లైంగిక దాడి, ఎవరైనా శారీరకంగా హాని కలిగించినప్పుడు, మహిళలు ఈ యాప్ ద్వారా నేరాన్ని అధికారులకు తెలియజేయవచ్చు మహిళా హక్కులు, రక్షణ చట్టాలు, మరియు ప్రభుత్వ నిబంధనల గురించి పూర్తి వివరాలు పొందవచ్చు. సమీపంలోని పోలీస్ స్టేషన్ సమాచారం, హెల్ప్ లైన్ నంబర్లను యాప్ లో పొందుపరిచారు. మహిళలు,బాలికలు,విద్యార్థినులు,ఉద్యోగినులు, గృహిణులు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు ఈ యాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరు మరియు అత్యవసర సమయంలో పోలీస్ వారి యొక్క సహాయాన్ని పొందగలరు అని,మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు,ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ ద్వారా పొందవలనని,సిబ్బంది తక్షణమే స్పందించి డయల్ 112 కాల్స్ ను దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేస్తే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి వారికి తక్షణ సహాయం, సహకారం అందిస్తారని, కావున జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలికలు,ఉద్యోగినులు, గృహిణులు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం(డౌన్లోడ్) చేసుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కోరారు.

భూ రికార్డుల్లో అవకతవకలు..

-అసెంబ్లీలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

నరసన్నపేట మార్చి 13 మేజర్ న్యూస్ :

సారవకోట మండలంలోని కూర్మనాథపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో భూముల రికార్డుల్లో అవకతవకలు జరిగాయని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. కూర్మనాథపురంలో 50 మందికి ఒకే ఖాతా నెంబర్ ఉండటం, ఒక వ్యక్తికి రెండు మూడు ఖాతా నెంబర్లు ఉండటం, ఆధార్ అనుసంధానంలో తప్పులు జరగడం వంటి అస్తవ్యస్త పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రికార్డుల్లో ఒకటి, పాస్ బుక్ లో ఒకటి ఉండటంతో రీసర్వే జరిగిన గ్రామాల్లో స్పష్టంగా సర్వే చేసి, ఎవరి హక్కులతో వారికి పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రామకృష్ణాపురంలో 133 ఎకరాల పల్లపు భూమి, 60 ఎకరాల మెట్ట భూమి రైతుల సాగులో ఉందని, అయితే పర్లాకిమిడి రాజులు 48 ఎకరాల పల్లం, పది ఎకరాలు మిట్ట భూమిని రాధాకాంతస్వామి పేరున ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వంలో ఆ భూమి రికార్డులు కూడా మార్పు చేయడం జరిగిందన్నారు, కోర్టులో పెండింగ్ లో ఉన్నా రికార్డులను తారుమారు చేశారని ఆరోపించారు.రికార్డులను సరిచేసి, ఎవరి హక్కుల ప్రకారం వారికి భూమి చెందేలా చూడాలని, ఈ పాస్ బుక్కులు తయారు చేసినప్పుడు న్యాయం చేయాలని కోరారు. ఈ రెండు గ్రామాలను ఉదాహరణగా తీసుకుని, ప్రత్యేకంగా సర్వే చేస్తే లోటుపాట్లు తెలుస్తాయని, రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి ఉందని, కొత్త ప్రభుత్వం వచ్చాక కొత్త ఊపిరి వచ్చిందని సభ్యులు పేర్కొన్నారు. భూముల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అవంతిలో ఇన్నోవేటివ్ నైపుణ్యాలతో అద్భుత విజయాలు

- హేకతన్ కార్యక్రమములో అవంతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస, మార్చి 13, మేజర్ న్యూస్ :

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ %ఉ% బియాండ్ : ఇన్నోవేటివ్-ఎక్స్ 2K25. హేకతన్ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి సుమారు 850 మంది విద్యార్థులు పాల్గొని, సుమారు 120 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును వాటియొక్క ఉపయోగము గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యముగా విర్చువల్ డ్రెస్సింగ్ రూమ్, సోలార్ ఫ్లర్స్ స్పేస్ వెదర్ అండ్ క్లైమేట్ ఇంపాక్ట్, సీ ది ఫ్యూచర్ ఏ.ఐ విజన్ రెవల్యూషన్, సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్, రోబోటిక్ ఆర్మ్, వైఫై బేస్డ్ వాయిస్ కంట్రోల్ రోబోట్, ఎలక్ట్రికల్ సైకిల్, ఐ.ఓ.టి బేసెడ్ సోలార్ మానిటరింగ్ సిస్టమ్, గ్రీన్ టెక్ ఫర్ గ్రీన్ స్పేసేస్, హెూమ్ మేడ్ గమ్మీస్, రక్త వృద్ధి హెర్బల్ సిరప్, ఐ.ఓ.టి లిక్విడ్ మెానిటారైజింగ్ సిస్టమ్, కాయిన్ బేస్డ్ మొబైల్ ఛార్జింగ్ స్టేషన్స్ ఆన్ రోడ్ సైడ్, రియల్ టైమ్ సర్వేలైన్స్ రోబోట్, ఆర్టిఫిషల్ లెగ్ సెన్సార్ బేస్డ్, హుమనైజడ్ సెల్ఫ్ బాలన్స్ రోబోట్, డ్రగ్ డెలివరీలో ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ పాత్ర, ఇరుకైన ప్రదేశాలలో కూడా వెళ్ళడానికి వీలుగా డ్రోన్ ఉపయోగము నమూనా గురించి మొదలగు విషయాలు గురుంచి తెలుసుకొని విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థులను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ప్రపంచము మొత్తము ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్తో (కృత్రిమ మేధ) అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానం కూడా కీలకం. ప్రతి రంగములోను ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రభావము ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీ సుధాకర్ పంతుల, సీఈవో ప్రాస్పెక్ట2025 టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యము, ప్రయోగాలపైన నైపుణ్యం, భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేసుకొని లక్ష్యాన్ని సాధించవచ్చునని విద్యార్థులకు వివరించారు. సమస్యను తెలుసుకొని దానికి పరిస్కారం చూపే విధంగా ప్రయత్నం చేయాలనీ, నేడు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అనేది అన్ని రంగాలలోనూ ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. పి. అమల్ రాజ్, ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్, ది డిజిఫెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం మాట్లాడుతూ ప్రస్తుత సమాజములో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఉపయోగము ఎక్కువగా వుంది. ఉద్యోగావకాశములు కూడా ఈ రంగములో అధికముగా వున్నాయి. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహించవచ్చునని తెలిపారు. తోడేటి శ్రీచరణ్, వైస్ ప్రెసిడెంట్ ఇన్స్పిర్డ్జ్ ఐటీ సొల్యూషన్స్ విశాఖపట్నం, మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అనేది ప్రస్తుత ప్రపంచాన్ని ఏలబోతుంది. రాబోయే రోజుల్లో ఆరోగ్య పరిశోధకంగా కూడా ఉపయోగపడుతుంది. కుమార్ వి.ఎమ్.ఎస్ ఆకారపు, సిఓఓ ఏపీడిటిఐ నెట్వర్క్ విశాఖపట్నం ఫార్మసీ రంగములో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అనేది మెడికల్ కోడింగ్ యొక్క ప్రాధాన్యత గూర్చి, ఆలాగే ఉత్పత్తి పరిశోధన గూర్చి అలాగే డయాగ్నోటిక్ సెంటర్లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చునని తెలిపారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రిజంటేషన్స్ విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అవంతి కళాశాలల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా బహుమతులును, ప్రశంసా పత్రములను అందించారు. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, కన్వీనర్ డాక్టర్ గండి సత్యనారాయణ, శ్రీలక్ష్మి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.బి.వి. రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ, పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జగదీష్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పదోతరగతి పునాది

- ఎస్.ఎస్. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

శ్రీకాకుళం టౌన్, మార్చి 13, మేజర్ న్యూస్:

విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు కీలకమని, విద్యార్థి దశలో ఇది పునాది వంటిదని ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సుర శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పి ఎన్ కాలనీ లో గల న్యూ సెంట్రల్ స్కూల్ లోని 10వ తరగతి విద్యార్థు లకు గురువారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, చదివిన విద్యాలయాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో న్యూ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, డైరెక్టర్ పి .శ్రీకాంత్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతవాక వద్ద ఫ్లై ఓవర్ నిర్మించండి

ఆరిలోవ, మార్చి 13, మేజర్ న్యూస్ న్యూస్

ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న హనుమంతువాక జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ విశాఖపట్నం అపార్ట్మెంట్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విశాఖ రెసిడెంట్ కాలనీ అసోసియేషన్ ఫెడరేషన్ గురువారం హనుమంతువాకు జంక్షన్ వద్ద ధర్నా చేపట్టింది. అసోసియేషన్ సభ్యులు ప్లే కార్డు లు పట్టుకొనివారి డిమాండ్లను నినాదాలు చేశారు. మద్దిలపాలెం, షీలా నగర్ , పాత గాజువాక జంక్షన్ వద్ద కూడాలఫ్లైఓవర్లు నిర్మించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జీవీఎంసీ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని, నగరంలో పార్క్ లు ప్రభుత్వమే నడపాలని, ఇళ్లకు నీటి మీటర్లు బిగించే విధానాన్ని విడనాలని, బీచ్ లో ప్రవేశానికి రుసుములు ప్రవేశపెట్టరాదని డిమాండ్ చేశారు. అలాగే ఆస్తి ఆస్తి పన్ను పెంచాలని, ట్రాన్స్కో స్మార్ట్ మీటర్లు ప్రవేశపెట్టే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామనిఅసోసియేషన్ ల ప్రతినిధులు ఎన్ ప్రకాష్ రావు,బీబీగణేష్, బి గుర్రప్ప, పిట్ట నారాయణమూర్తి కోరారు.

న్యాయ సేవా సదన్ లో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జునైద్ అహ్మద్ మౌలానా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియూ అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, శ్రీకాకుళం వారు హాజరైనారు.

శ్రీకాకుళం, మార్చి 13, మేజర్ న్యూస్:

ఈ అవగాహన సదస్సు ముఖ్యముగా పోక్సో చట్టం మీద, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం మీద, మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం మీద జరిగింది.ఈ అవగాహన సదస్సుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు, మున్సిపల్ కమిషనర్ పి.వి.ఆర్.పి. ప్రసాద్ రావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ కె. అజయ్ కార్తికేయ, సాంఘిక సంక్షేమం శాఖ డిప్యూటీ డైరెక్టర్ విశ్వ మోహన్ రెడ్డి, బాలాల సంక్షేమ అధికారిణి చైర్పర్సన్ శ్రీమతి శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ, కార్యదర్శి చైతన్య , నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ కుమారి ప్రియాంక, స్వచ్ఛంద సేవాసంస్థ అయినటువంటి ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ప్రతినిధి, విజయవాడ వారు రిసోర్స్ పర్సన్స్ గా పోక్సో చట్టం మీద, వెట్టి చాకి నిర్మూలన చట్టం మీద, మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం మీద మరియు వివిధ రకాల చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియూ అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి చేతుల మీదుగా వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా మీద గోడ పత్రకను విడుదల చేయటం జరిగింది.ఈ కార్యక్రమము జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, శ నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ, శ్రీకాకుళం వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికీ పోలీసు శాఖ వారు, రెవెన్యూ శాఖ వారు, మున్సిపల్ శాఖ వారు, అంగన్వాడీ వారు, మహిళా పోలీసులు, ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సహాయ డిఫెన్స్ కౌన్సెల్ వారు, పెద్ద సంఖ్యలో నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అయినటువంటి కె.బంగారాజు, జి.ఎస్.వి. కృష్ణ, శేఖర్ పాల్గొని విజయవంతం చేసారు

ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం.

కొత్తవలస. మార్చ్ 13 మేజర్ న్యూస్

మండలంలోని అర్ధాన్నపాలెం సమీపంలో గల ఆదర్శ పాఠశాలలో 2025.. 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పారిజాతం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి లో ఉత్తీర్ణులైన వారు మార్చి 31 వ తారీకు లోపల ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఏప్రిల్ 20 అనగా ఆదివారం ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ విషయం పిల్లలు తల్లిదండ్రులు గమనించలని .ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు.

ఉక్కునగరం విశాఖ విమల విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

గాజువాక, మార్చి 13, మేజర్ న్యూస్

ఉక్కునగరం లోగల విశాఖ విమల విద్యాలయం లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ హాజరై, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిండర్ గార్డెన్ పిల్లలతో కలిసి వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించిన స్కూలు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, గ్రాడ్యుయేట్ అవ్వడం జీవితంలో తొలి మెట్టు మాత్రమేనని, దీని తర్వాత నిరంతర కృషి, నైతిక విలువలు, సమాజ సేవ వంటి అంశాలతో జీవితంలో విజయాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఈ ఏడాది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. ఎన్.సి.సి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ సిస్టర్ ఇలీరియా, పూర్వ విద్యార్థుల కమిటీ ప్రధానకార్యదర్శి జెర్రిపోతుల మోహన్ కుమార్, ఉపాధ్యాయులు అనిత, దేవదాసు, మదుసూధన్ ,రవి మాష్టారు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలపై నిఘా నేత్రం..

- 8 ప్రాంతాలలో డ్రోన్ తో పరిశీలన.- అసాంఘిక కార్యకలాపాల అడ్డు కట్టే లక్ష్యం.- పట్టణములో గస్తీ పెంచుతాం.- శాంతి భద్రతలను కాపాడుతాం. : సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు.

నరసన్నపేట మార్చి 13 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణంలో ఇటీవల జరుగుతున్న ఆకృత్యాలు, గంజాయి వినియోగము, రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలపై నిఘా పెంచిన నరసన్నపేట పోలీసులు. నరసన్నపేట పట్టణంలో 8 ప్రాంతాలలో నిఘానేత్రంతో పరిశీలించి ఆకతాయిలను గుర్తించేందుకు గురువారం సాయంత్రం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి హాట్స్పాట్ల పై నిఘా పెంచడం జరిగిందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు చేపడతామని, ఇటీవల కాలంలో కొంతమందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇస్తున్నామని, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీస్ గస్తీ పెంచుతామని, నేరాలు అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడం, నేర పూరిత, నేరాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం ప్రస్తుతం జరుగుతుందని, నరసన్నపేట పట్టణ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని దానిలో భాగంగా పట్టణంలో గుర్తించిన హాట్స్పాట్లపై డ్రోన్ నిఘా పెంచామని, నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం నేరస్తులను గుర్తించడం దీని ప్రధాన ఉద్దేశం అని సిఐ అన్నారు. ఈ పరిశీలనలో ఎస్సై దుర్గాప్రసాద్ పోలీసులు పాల్గొన్నారు.

నకిలీ ధృవపత్రాలతో
వృద్ధురాలికి మోసం

- వెలుగులోకి షాకింగ్ ఘటన
- పోలీసులు తక్షణమే స్పందించాలి

విశాఖపట్నం, మార్చి 13, మేజర్ న్యూస్

విశాఖలో ఓ షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. మతిస్థిమితం లేని ఓ వృద్ధ మహిళను మోసం చేసి నకిలీ పత్రాలపై సంతకాలు చేయించుకున్న ఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు ఆనందపురం పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. బాధితురాలి కొడుకు సత్య ప్రసాద్ పిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. బాధితురాలికి మతిస్థిమితం లేకపోవడంతో నిందితుడు సుసర్ల ధర్మ కళ్యాణ్ తను ఆమె మనవడునని నమ్మించి నకిలీ పత్రాలపై సంతకాలు చేయించుకున్నాడని పేర్కొన్నారు. మేనమామ కుమారుడు అనే అబద్ధపు ధ్రువపత్రం (అఫిడవిట్)పై ఆమెతో సంతకం చేయించాడు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా నిందితుడు నకిలీ జనన ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఫ్రాన్స్‌కు వీసా పొందాడు. ఈ విషయం తెలియగానే బాధితురాలు తీవ్ర మానసిక వేదన అనుభవించినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఆమె చనిపోయే వరకు నిందితుడి మోసంతో తీవ్ర మనస్తాపంతోనే ఉండేవారన్నారు. తన తల్లికి న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే పోలీసులను ఆశ్రయించామన్నారు.

ఒక వ్యవస్థీకృత ముఠా ఉందా?

ఈ ఘటన వెనుక ఏదైనా ఒక వ్యవస్థీకృత ముఠా ఉందేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు. నిందితుడు నకిలీ పత్రాలతో జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించడం, ఫ్రాన్స్ వీసా పొందడం వంటి చర్యలు ఒక వ్యక్తి మాత్రమే చేయలేడని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఈ నకిలీ పత్రాలు ప్రాసెస్ కావడానికి అధికారుల సహకారం అవసరమయ్యే అవకాశం ఉందన్నారు. దీనిపై పోలీసులు వేగంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎందుకంటే, ఫిర్యాదు చేసిన తరువాత అనేకసార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా.. సరైన సమాచారం ఇవ్వలేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదై ఎనిమిది నెలలు గడిచింది. అయినా, ఫిర్యాదుదారుడికి న్యాయం జరగలేదు. నిందితుడు మాత్రం విదేశంలో తన జీవితాన్ని గడుపుతున్నాడు. ఈ వ్యవహారంలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంత కాలం అయినా నిందితుడిపై ఎటువంటి చార్జీషీట్ దాఖలు చేయలేదు. ఏ అధికారి ఆయనను విచారణకు పిలవలేదు. బాధితుడు అనేకసార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా, ఒక అధికారిని కూడా కలవలేకపోయారు. ఈ సంఘటన వ్యవస్థలో ఉన్న లోపాలను బట్టబయలు చేస్తుంది. అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారాన్ని పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం అత్యవసరంగా కనిపిస్తుంది.

ఎఫ్ఐఆర్ : ఫిర్యాదుదారుడు సత్య ప్రసాద్ 2024 జూన్ 11న ఎఫ్ఐఆర్ 142/2024 ఐపీసీ సెక్షన్లు 420, 466, 468, 471 కింద విశాఖపట్నం ఆనందపురం పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు.

మూత్రపిండాల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి

- జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్
- కిడ్నీల ఆరోగ్యంపై ఆర్కే బీచ్‌లో సైకత శిల్పంతో అవగాహన
- సైకత శిల్పాన్ని సందర్శించిన ఆరోగ్య అభిలాషులు, పర్యాటకులు



విశాఖపట్నం, మార్చి 13, మేజర్ న్యూస్

మూత్రపిండాల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐబీఎల్) ఆధ్వర్యంలో నగరంలోని ఆర్కే బీచ్లో కిడ్నీల ఆరోగ్యంపై చెన్నై సైకత కళాకారుడు గజేంద్రన్ రూపొందించిన కిడ్నీ సైకత శిల్పాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహంలో రక్తాన్ని శుభ్ర పరిచే కిడ్నీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మన దేహంలో వ్యర్థాలను శుద్ధి చేసే అతి ముఖ్యమైన విధిని కిడ్నీలు నిర్వహిస్తాయని చెప్పారు. అతి ముఖ్యమైన కిడ్నీలను అత్యంత ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. దీనికోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలన్నారు. మన శరీరం బయట కనిపించే అవయవాలు ఎలా ఉన్నాయో? మన కంటికి కనిపిస్తాయన్నారు. కానీ మన శరీరం లోపల ఉండే అవయవాలు ఎలా ఉన్నాయో? మనకు తెలియదన్నారు. అందుకే మన శరీరంలోని అంతర్గత అవయవాల పని తీరు పట్ల జాగ్రత్త వహించాలన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో అవసరమైన వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ పన్ను ఉన్నప్పుడు దాని విలువ తెలియదని, అది ఊడిపోయాక మాత్రమే దాని విలువ తెలుస్తుందన్న సామెత తన స్వరాష్ట్రమైన పశ్చిమ బెంగాల్లో ఉందన్నారు. ఇదే విధంగా కిడ్నీలు బాగా పని చేసినన్ని రోజులు ఆరోగ్యం బాగానే ఉంటుందన్నారు. అవి చెడిపోతేనే వాటి విలువ తెలుస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కిడ్నీల ఆరోగ్యం కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ లను అదుపులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ డాక్టర్ అమిత్ సాప్లే మాట్లాడుతూ 'మీ కిడ్నీలు బాగున్నాయా? త్వరగా గుర్తించండి, కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి' అనేది ఈ సంవత్సరం ప్రపంచ కిడ్నీ డే థీమ్ అన్నారు. సీరం క్రియాటినైన్, అల్బ్రా సౌండ్ టెస్ట్, యూరిన్ ఎగ్జామినేషన్ తదితర సాధారణ పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం తీసుకోవాలన్నారు. కిడ్నీల ఆరోగ్యంపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించి, తగిన చర్యలు తీసుకునేలా ప్రజలలో స్ఫూర్తిని నింపడంలో భాగంగా ఇది ఒక సృజనాత్మక ప్రయత్నం అన్నారు. ఈ సైకత శిల్పం ప్రజలకు స్ఫూర్తినిచ్చి, వారు కిడ్నీ ఆరోగ్యం గురించి మరింత తెలుసుకోవడానికి, అవసరంలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామన్నారు.

ఆకట్టుకున్న సైకత శిల్పం

ప్రపంచ కిడ్నీ డేను పురస్కరించుకొని చెన్నైకి చెందిన కళాకారుడు గజేంద్రన్ రంగు రంగుల సైకత శిల్పం రూపొందించారు. కిడ్నీల పనితీరు, వాటిని పరీక్షించుకోవాల్సిన అవసరం, కిడ్నీ అనారోగ్య నివారణపై ప్రధానంగా చెప్పారు. దీన్ని స్థానికులతో పాటు పలువురు పర్యాటకులు కూడా ఆసక్తిగా చూశారు. ఆరోగ్య అభిలాషులు ఈ సైకత శిల్పాన్ని సందర్శించారు. ఈ సృజనాత్మక కళ ద్వారా కిడ్నీ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ పీ శ్రీధర్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ ఉదయ్ దీపక్ గజారే, డాక్టర్ వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా'

విశాఖపట్నం మేజర్ న్యూస్ , మార్చి 13 :

గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్ అయిన హైయర్ అప్లయెన్సెస్ ఇండియా తన ఎసి తయారీని గ్రౌండ్ బ్రేకింగ్ సామర్థ్యాలతో విస్తరించిందని, గ్రేటర్ నోయిడా ప్లాంట్లో కొత్త ఇంజెక్షన్ మౌల్డింగ్ సదుపాయాన్ని ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ గృహోపకరణాల

తయారీదారులలో ఒకటైన ఈ అభివృద్ధి "మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా" చొరవను బలోపేతం చేసే దిశగా మరొక అడుగు ముందుకు వేసిందనిఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాగ్ యాదవ్, గ్రేటర్ నోయిడా అథారిటీ సీఈఓ రవికుమార్ ఎన్జీ సమక్షంలో ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్, హైయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు శ ఎన్ఎస్ సతీష్ భూమిపూజ చేశారన్నారు.'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా', స్థానిక తయారీని బలోపేతం చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, దేశ ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడం వంటి అంశాల్లో హైయర్ నిబద్ధతను ఈ మైలురాయి పునరుద్ఘాటించిందన్నారు. ఈ కొత్త సౌకర్యాలకు హైయర్ గణనీయమైన పెట్టుబడులకు కట్టుబడి ఉందని.రాబోయే ఎసి కర్మాగారం 2.5 మిలియన్ యూనిట్ల ఆకట్టుకునే వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని ప్రస్తుతం ఉన్న 1.5 మిలియన్ యూనిట్లను మొత్తం 4 మిలియన్ యూనిట్లకు విస్తరిస్తుందని. అన్ని ఉపకరణాలలో 90% హైయర్ ఇండియా ద్వారా స్థానికంగా తయారు చేయబడుతున్నాయని, కొత్త సౌకర్యాలు దిగుమతులపై ఆధారపడటాన్ని మరింత తగ్గిస్తాయని, అదే సమయంలో భారతదేశం మరియు పొరుగు మార్కెట్లలో హైయర్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి వేగవంతమైన ఉత్పత్తి చక్రాలను నిర్ధారిస్తాయన్నారు.

రాధా గోవింద మందిరాన్ని సందర్శించిన ఎంపీ: కలిశెట్టి

రణస్థలం, మార్చి 14,మేజర్ న్యూస్ :

విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు రణస్థలం మండలం, కోష్ట గ్రామంలో ఉన్న గోశాల, శ్రీ రాధా గోవిందా మందిరంను సందర్శించి, శ్రీ రాధాకృష్ణుల ఆశీర్వాదం తీసుకొని, ఆశ్రమం వద్ద గోశాలలో ఉన్న గోమాతలను పూజించి, అనంతరం ఇటీవల ఎంపీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు దేశం గర్వించదగ్గ తీసుకున్న నిర్ణయంపై, మూడవ సంతానం మగ బిడ్డ కలిగిన వారికి గోవును ఇచ్చే కార్యక్రమం మొదటిగా శ్రీ రాధా గోవింద మందిరం, గోశాల నుంచి ప్రారంభించబడుతుందని, అలాగే గో-సంరక్షణ, గో-సేవ యొక్క ప్రాముఖ్యతను వివరించి దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియ చేసారు.

మెలియాపుట్టిలోనే ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే ఎంజీఆర్

మెలియాపుట్టి. మార్చి 13. మేజర్ న్యూస్ :

పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండల కేంద్రం లోనే ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మరోసారి తన గళాన్ని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు వినిపించారు .గత సైకో ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో గిరిజనులకు ఐటీడీఏ తోపాటు బ్రతుకు తెరువును కూడా దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐటీడీఏ ఏర్పాటుకు అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. మెలియాపుట్టి లో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించడంపై మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.నాడు సీతంపేట ఐటిడిఏ ను స్వర్గీయ ఎన్టీఆర్ నేడు మెలియాపుట్టిలో నూతన ఐటీడీఏను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలకొల్పడం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఏదైనా సాధ్యపడుతుందని , శాసనసభ్యుడుగా గర్విస్తున్నానని ఎమ్మెల్యే ఎంజీఆర్ అన్నారు.అదేవిధంగా ఐటిడిఏ ఏర్పాటు ఎంత కాల వ్యవధిలో చేయగలరని స్పీకర్ ద్వారా సంబంధిత ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ కు ఎమ్మెల్యే కోరారు.గిరిజనులు పోడు వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువులతో ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా స్వేచ్ఛగా అమ్మేందుకుగాను ఒక వారాంతపు సంతను ఏర్పాటు చేసేందుకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే విన్నవించారు.ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో సుమారు 60 కోట్ల రూపాయలతో పాతపట్నం నియోజకవర్గంలో ప్రతీ గిరిజన గ్రామానికి రహదారిని నిర్మించాలనే సంకల్పంతో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.గతంలో లాగా డోలి మోతలు లేకుండా నేరుగా అంబులెన్సులు వచ్చి వెళ్తున్నాయని ఆనందాన్ని వ్యక్తపరిచారు. శాసన సభలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు(ఎంజీఆర్)అడిగిన ప్రశ్నలకు సానుకూలంగా స్పందించిన మంత్రి అన్నిటికీ త్వరలోనే పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు.

ఎమ్మెల్యే శిరీషాదేవి ఆదివాసులకు క్షమాపణ చెప్పాలి

అరకులోయ, మార్చి13, మేజర్ న్యూస్ :

చట్టసభలో అనర్హులైన గిరిజనేతరులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల.శిరీషాదేవి ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.రంపచోడవరం ఎమ్మెల్యే విజ్ఞప్తిని తప్పుబడుతూ స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆదివాసులు గురువారం నిరసన వ్యక్తం చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం జెండాలను చేతబట్టుకొని రంపచోడవరం ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో గిరిజనేతరుల పక్షాన నిలబడి మాట్లాడడం ఆదివాసుల హక్కులు,చట్టాలకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు.1952 వ సంవత్సరానికి ముందు నుంచి గిరిజనులతో కలసి మెలసి ఏజెన్సీలో నివసిస్తున్న

గిరిజనేతరులకు గృహాలు మంజూరు చేయాలని కోరటం 1/70 చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని ఆయన చెప్పారు. గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70చట్టంపై ఇటీవల కాలంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా ఆదివాసులు తీవ్ర స్థాయిలో తిరగబడ్డారని, స్పీకర్ ప్రకటనను మరువక ముందే మళ్లీ రంపచోడవరం ఎమ్మెల్యే గిరిజనేతరులకు మద్దతు పలుకుతూ చట్టసభలో మాట్లాడడం చట్టరీత్యా నేరమవుతుందని ఆయన పేర్కొన్నారు.అభం,శుభం తెలియని అమాయక గిరిజనుల జీవితాలతో ఆటలాడుకుంటున్నా పాలకులు, అధికారులు భవిష్యత్తులో వారి వ్యవహార శైలిని మార్చుకోకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలను నిర్వీర్యం చేయడానికి చూస్తే తిరుగుబాటు తప్పదన్నారు. కూటమి ప్రభుత్వ పాలకులు, అధికారులు గిరిజనాభివృద్ధికి కృషి చేయాలని,దీనికి విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తే, వారి పనితీరులో మార్పు రాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పొద్దు. బాలదేవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకుడు కిల్లో.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం దగ్గరా అత్యం మైనింగ్ కంపెనీ అరాచకాలు
వెంటనే ఆపాలి!

కురుపాం, మార్చి 13, మేజర్ న్యూస్

ఆత్య మైనింగ్ ప్రైవేట్ కంపెనీ ఆగడాలను జిల్లా అధికారుల జోక్యం చేసుకొని ఆపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు, అత్య మైనింగ్ ప్రైవేట్ కంపెనీ పూర్తిగా మూసివేయాలని చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు గత ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నదని అందరికీ తెలిసిన విషయమే, ఈ సందర్భంగా అనేకమంది అధికారులు మైనింగ్ చేస్తున్న ఏరియాను పరిశీలించడం జరిగింది, పరిశీలించిన ప్రతి అధికారి కూడా మైనింగ్ జరుగుతున్నది అక్రమమని మీకు న్యాయం చేస్తామని బాధిత ప్రజలందరికి హామీలు ఇచ్చినప్పటికీ అత్యం మైనింగ్ కంపెనీ పనులు మాత్రం యధాతథంగా జరుగుతున్నాయని అన్నారు, ఇంత జరిగినప్పటికీ చిన్న చిన్న ట్రాక్టర్లతో వెళ్లొచ్చు గాని, పెద్ద పెద్ద లోడ్లు లారీలతో లోడ్లు వెళ్లడం వల్ల విపరీతమైన దుమ్ము ధూళి చెలరేగడంతో పెద్దల ఆరోగ్యలపై వాటి ప్రభావం చూపుతోందని ఆ గ్రామస్తులతో పాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తుంది, గ్రామంలో ఇప్పటికీ మైనింగ్ తో వచ్చిన దూళి ప్రభావంతో అనేకమంది రోగాల బారి పడి ఇబ్బందులు పడుతుండటం చూస్తున్నాము, నాలుగు రోజుల నుండి అత్యం మైండింగ్ ఏరియా నుండి పెద్దపెద్ద లారీ లోడ్లతో వస్తున్న లారీలను గ్రామస్తులు మూకుముడిగా అడ్డుకుంటున్నారు, ఈ సందర్భంలోనే పోలీసు వారు పెద్ద ఎత్తున గ్రామాల్లోకి వచ్చి లారీలను అడ్డుకుంటున్న బాధితులను భయపెడుతూ, బెదిరిస్తూ ఉండడం జరుగుతుంది, ఈరోజు కూడా సుమారు 40 మంది పోలీసులతో పెద్ద గుడబ గ్రామం వెళ్లి లారీలు అడ్డుకుంటున్న బాధితులను చెల్లాచెదరు చేస్తూ, ఒక నలుగురు రైతులను దౌర్జన్యంగా ఎత్తుకు వెళ్లి అరెస్టు చేయడం జరిగింది, దీనిని పెద్ద ఎత్తున గ్రామాల ప్రజలు నిరసిస్తూ కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చే జాయింట్ కలెక్టర్ గారికి, వారి గోడు తెలియజేయడం జరిగింది, మైనింగ్ వద్ద ఏం జరుగుతుందో అన్ని శాఖ అధికారులకు కూడా తెలుసును గాని అరాచకం చేస్తున్న అత్యం మైనింగ్ కంపెనీ పై వీసవింత చర్య కూడా తీసుకోవడం లేదు. దీనిని ఆసరాగా తీసుకొని అత్య మైనింగ్ కంపెనీ వాడు బాధిత గ్రామ ప్రజలపై దౌర్జన్యం చేస్తూ భయపెట్టడం జరుగుతుంది, వాటన్నిటికీ తార్కానమే ఈరోజు జరిగిన సంఘటన,, జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి అత్యం మైనింగ్ కంపెనీ ఆగడాలను అరికట్టి బాధిత ప్రజలకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గొరుగుబిల్లి సూరయ్య సీనియర్ నాయకులు బొత్స మోహన్ రావు గారు తదితరులు పాల్గొన్నారు,,

నాటుసారా రహిత గ్రామాలు కావాలి: సీఐ వేణుగోపాలకృష్ణ

మెలియాపుట్టి. మార్చి 13. మేజర్ న్యూస్ :

నాటుసారా రహిత గ్రామంగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని ఎక్సైజ్. సీఐ వేణుగోపాల కృష్ణ అన్నారు. గురువారం మెళియాపుట్టి మండలం సవరజర్రీభద్ర, అప్పోజిపేట, పాత్రుని వలస గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన నవోదయ 2.0 కార్యక్రమములో భాగముగా ఆయా గ్రామాలలో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా వల్ల జరిగిన నష్టాలను, ప్రజలకు నాటు సారా తయారుచేసిన విక్రయించిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నాటు సారా తయారీ చేయకూడదని ప్రజా ప్రతినిధులు, ప్రజలతో సీఐ ప్రతిజ్ఞ చేయించారు. ఎక్సైజ్ అధికారులు అనురాదా దేవి, ఎల్ మహేశ్, కానిస్టేబుల్ సత్యం, వెంకటరావు పాల్గొన్నారు.